www.vaarthavedhikasurya.com

PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 305 | బుధవారం, 1 ఏప్రిల్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 305 | WEDNESDAY, APRIL 1, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## 'ట్రాన్స్‌జెండర్ల' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

- అమలులోకి కొత్త చట్టం



2 లో..



## రాయితీలు ఒప్పందాలు కాదు, సడలింపులే!

2 లో..

- ఎప్పుడైనా ప్రభుత్వం ఉపసంహరించుకోవచ్చు
- మహారాష్ట్ర పరిశ్రమల కేసులో సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన పన్ను రాయితీలను ఎప్పుడైనా ఉపసంహరించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒకసారి ప్రకటించిన పన్ను రాయితీ జీవితకాలం కొనసాగే హక్కు కాదని తేల్చిచెప్పింది. ఏ హక్కుతో ప్రభుత్వం ఆ రాయితీ ఇచ్చిందో అదే హక్కుతో ఉపసంహరించుకోవచ్చని ఓ కేసులో అభిప్రాయపడింది.




## ఉద్యోగాల కోత


- 30 వేల మందిపై వేటు
- భారత్, మెక్సికో సహా ఒరాకిల్ కంప్యూటింగ్ వ్యాపారంపై ప్రభావం

ప్రపంచంలోనే అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో 'ఒరాకిల్' భారీగా ఉద్యోగాల కోతకు తెరలేపింది. ప్రతి రోజూ పొద్దునే ఉద్యోగులకు లేఆఫ్ లెటర్స్ పంపుతున్నది. దాదాపు 30,000 మంది ఉద్యోగుల్ని ఇంటికి పంపుతున్నట్టు పలు నివేదికలు పేర్కొన్నాయి.

2 లో..

# ఇస్ఫహాన్‌పై బంకర్ బస్టర్లు

- ఇరాన్ ఆయుధ డిపో పేల్చివేత
- డీశాలినేషన్ ప్లాంట్‌పై వైమానిక దాడి <
- విరుచుకుపడ్డ అమెరికా-ఇజ్రాయెల్
- మరోవైపు ఇక అధికారికంగా హార్ముజ్ టోల్!
- యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో 'హార్ముజ్'పై మరింత పట్టు కోసం ఇరాన్ కొత్త ప్రణాళిక
- ఆమోదించిన ఇరాన్ పార్లమెంటరీ భద్రతా కమిటీ
- గూగుల్, యాపిల్, మైక్రోసాఫ్ట్ యూనిట్లపై దాడి చేస్తాం!
- అమెరికా టెక్ కంపెనీలే మా లక్ష్యం
- ట్రంప్ బెదిరింపుల నేపథ్యంలో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ హెచ్చరికలు



న్యూఢిల్లీ: ఇరాన్‌లోని కీలక అణు కేంద్రమైన ఇస్ఫహాన్‌లోని ఆయుధ డిపోను లక్ష్యంగా చేసుకుని అమెరికా-ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా జరిపిన వైమానిక దాడితో పట్టణంలో భారీ పేలుళ్లు సంభవించాయి. 900 కిలోల ముందుగుండుతో ప్రయోగించిన బంకర్ బస్టర్ బాంబులు లోతైన భూగర్భంలో ఉన్న అణు ఆయుధ డిపోను లక్ష్యంగా చేసుకుని పేలుడు సృష్టించాయని అమెరికన్ అధికారి ఒకరు పేర్కొన్నట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ తెలిపింది. ఈ దాడి అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం తెల్లవారుజామున ఇస్ఫహాన్‌లోని ఆయుధ డిపోపై జరిగిన దాడి దృశ్యాల వీడియోను తన ట్రూత్ సోషల్‌లో షేర్ చేశారు. వరుస పేలుళ్లు, భారీగా మంటలు ఎగసిపడుతున్న దృశ్యాలు అందులో కనిపించాయి. ఈ వీడియోకు సంబంధించిన వివరాలేవీ ట్రంప్ వెల్లడించనప్పటికీ 23 లక్షల మంది జనాభా గల ఇస్ఫహాన్ పట్టణంలోని ఆయుధాల డిపోపై అమెరికా-ఇజ్రాయెలీ దళాలు దాడులు జరిపినట్లు మీడియా కథనాలు తెలిపాయి. కాగా, హార్ముజ్ జలసంధిలోని ఇరాన్‌కు చెందిన ఖేష్మ్ దీవిలోని ఉప్పు నీటి శుద్ధీకరణ ప్లాంటు(డీశాలినేషన్)పై మంగళవారం వైమానిక దాడి జరిగినట్లు ఇరాన్ మీడియా తెలిపింది. ఈ దాడి కారణంగా ప్లాంటు పూర్తిగా పనికిరాకుండా పోయినట్లు మీడియా పేర్కొన్నది. ఈ నీటి శుద్ధి ప్లాంటు పూర్తిగా పనిచేయడం లేదని, ఇప్పట్లో దీన్ని మరమ్మతు చేయడం కూడా సాధ్యం కాదని ఇస్నా వార్తా సంస్థ తెలిపింది. మిగతా 2లో..



## ట్యాంక్‌బండ్ శివకు సీఎం సాయం

- శివ సాహసాలకకు ప్రభుత్వం తరఫున రూ.5లక్షల ఆర్థిక సాయం
- అతని కుమారుడికి హోంగార్డు ఉద్యోగ నియామక పత్రం అందజేత
- చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డికి పరామర్శ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 31: హుస్సేన్ సాగర్ వద్ద ఎంతో మంది ప్రాణాలు కాపాడిన ట్యాంక్‌బండ్ శివకు తెలంగాణ ప్రభుత్వం సాయం అందించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ట్యాంక్‌బండ్ శివకు రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి అందించారు. అలాగే అతని కుమారుడు వేణుమాధవ్‌కు హోంగార్డు ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేశారు. ట్యాంక్‌బండ్‌పై ఎంతో మంది ప్రాణాలను శివ కాపాడారు. శివ దీన పరిస్థితి ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లింది. ఉపాధి లేక కుటుంబ పోషణ భారంతో అతని కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. అతనికి అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయం విదితమే. ఉపాధి కోసం ట్యాంక్‌బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని సీఎంను శివ కోరారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం. అలాగే మిగతా 2లో..





## ఆలయంలో తొక్కిసలాట

- 8 మంది మృతి
- బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం

బీహార్‌లోని నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఓ ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే.12 మందికి పైగా గాయపడ్డారు.

2 లో..

## ఒకేసారి 3నెలల రేషన్

- నేటి నుంచి పంపిణీ నెలంతా పంపిణీ
- రాష్ట్రంలో 1.05 కోట్ల రేషన్‌కార్డులు.. 3.39 కోట్ల మంది లబ్ధిదారులు
- 3నెలలకు 6లక్షల టన్నుల సన్న బియ్యాన్ని అందుబాటులో
- పౌర సరఫరాల శాఖ
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11,60,795 రేషన్ కార్డులు
- దొడ్డు బియ్యం నిల్వల సంగతి ఏంటి?
- డీలర్లకు 3 నెలలుగా అందని కమీషన్



హైదరాబాద్/రామన్నపేట, (వార్త వేదిక సూర్య)-మార్చి 31: ఒకేసారి మూడునెలల రేషన్ బియ్యం పంపిణీ చేయనున్నట్టు పౌరసరఫరాల శాఖ తెలిపింది. బుధవారం నుంచి ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బియ్యాన్ని పంపిణీ చేయనున్నట్టు పేర్కొన్నది. ఇందుకు సంబంధించి అవసరమైన బియ్యం స్టాక్‌ను రేషన్‌షాపులకు అలాట్ చేసినట్టు వెల్లడించింది. రాష్ట్రంలో 1.05 కోట్ల రేషన్‌కార్డులు ఉండగా, 3.39 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించింది. వీరికి పంపిణీ కోసం ప్రతినెలా సుమారు 2లక్షల టన్నుల బియ్యం అవసరమవుతాయని, దీంతో మూడునెలలకు 6లక్షల టన్నుల సన్న బియ్యాన్ని అందుబాటులో ఉంచినట్టు పేర్కొన్నది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పంపిణీ చేస్తున్నట్టు తెలిపింది. కాగా, ప్రస్తుతం గోదాముల్లో బియ్యం నిండుగా ఉండటం, రాబోయే సీజన్లకు సంబంధించి ధాన్యాన్ని నిల్వ చేసే పరిస్థితి లేకపోవడంతో గోదాములను ఖాళీ చేయించాలనే ఉద్దేశంతో కేంద్రం ఒకేసారి మూడునెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఒక్కో యూనిట్‌కు 18కిలోల చొప్పున అందించనున్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. సాధారణంగా 15రోజుల పాటు పంపిణీ పూర్తి చేయనుండగా మూడు నెలలకు కలిపిఒకేసారి ఇస్తున్నందున ఏప్రిల్ నెల మొత్తం పంపిణీ చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మిగతా 2లో..




## ఎయిరిండియా విమానంలో పొగలు

- విమానం గాలిలో ఉండగానే పైలట్ మేడే కాల్ సంకేతాలు
- సాంకేతిక కారణాలతో లఖ్‌నవూలో ఎమర్జెన్సీ ల్యాండింగ్

2 లో..




## నేటి నుంచి కీలక మార్పులు

- బ్యాంకింగ్, పన్నులు, పెట్టుబడులకు సంబంధించి పలు కీలక మార్పులు
- నెలవారీ బడ్జెట్ నుంచి దీర్ఘకాలిక పొదుపు వరకు అన్నింటిపైనా ప్రభావం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 31: కొత్త ఆర్థిక సంవత్సరం (2026-27) నేటినుంచి ప్రారంభం కానుండటంతో, బ్యాంకింగ్, పన్నులు, పెట్టుబడులకు సంబంధించి పలు కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఈ మార్పులు మీ నెలవారీ బడ్జెట్ నుంచి దీర్ఘకాలిక పొదుపు వరకు అన్నింటిపై ప్రభావం చూపుతాయి. ఆ మిగతా 2లో..

### భర్త రెండో పెళ్లి చేసుకున్నాడని..

## కన్నకొడుకులను చంపి తల్లి ఆత్మహత్య!

- పిల్లలకు ఉరేసి ఆపై ఉరేసుకొని బలవన్మరణం
- హైదరాబాద్‌లోని కైత్లాపూర్‌లో విషాద ఘటన



కూకట్‌పల్లి, (వార్త వేదిక సూర్య)-మార్చి 31: తమ వివాహ బంధాన్ని మరిచి భర్త రెండో పెళ్లి చేసుకున్నాడనే కారణంతో మనస్తాపం చెందిన ఓ మహిళ తీవ్ర నిర్ణయం తీసుకుంది. భర్త చేసిన పనిని తట్టుకోలేక ఈ లోకంలో ఉండలేక.. అల్లారుముద్దుగా పెంచుకున్న తన ఇద్దరు కుమారులకు ముందుగా ఉరి వేసింది. ఆపై తాను కూడా ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ హృదయ విదారక ఘటన హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాకు చెందిన బానోజు ప్రవీణ్‌కుమార్, చంద్రపేట తండాకు చెందిన మిగతా 2లో..



## భార్య, ఇద్దరు పిల్లలపై భర్త దాడి

- కుటుంబకలహాల నేపథ్యంలో భర్త ఘాతుకం
- భార్య, ఆరేళ్ల కుమారుడి మృతి, ఆస్పత్రిపాలైన కుమార్తె
- రంగారెడ్డి జిల్లా పులిగోనితండాలో ఘటన

2 లో..

సంపుటి: 1 సంచిక: 305 వార్త వేదిక సూర్య || బుధవారం, 1 ఏప్రిల్, 2026 ||



# ఇస్ఫహాన్‌పై బంకర్ బస్టర్లు

(మొదటి పేజీ తరువాయి)

కాగా, డీశాలినేషన్ సదుపాయంపై దాడులు చేయడం పశ్చిమాసియా వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు రేకెత్తించింది. ప్రపంచంలోనే అత్యధిక ఎడారి ప్రాంతమైన గల్ఫ్‌లోని ప్రజల దాహార్తిని ఈ డీశాలినేషన ప్లాంట్లే తీరుస్తున్నాయి. యూఏఈలో 42%, సౌదీలో 70%, ఒమన్‌లో 86%, కువైట్‌లో 90% ప్రజలు మంచినీటి కోసం డీశాలినేషన్ ప్లాంట్లపైనే ఆధారపడుతున్నట్లు 2022 నాటి ఫ్రెంచ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ పేర్కొన్నది. ఇరాన్‌పై దాడులు ఉధృతం చేస్తామని సోమవారం హెచ్చరించిన ట్రంప్ చమురు, విద్యుచ్ఛక్తి సదుపాయాలతోపాటు డీశాలినేషన్ ప్లాంట్లను కూడా ధ్వంసం చేస్తామని హెచ్చరించిన మరుసటిరోజే ఖేష్మ్ దీవిలోని డీశాలినేషన్ ప్లాంటుపై దాడి జరగడం గమనార్హం.

### ఇక అధికారికంగా హార్ముజ్ టోల్

పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో హార్ముజ్ జలసంధిపై మరింత పట్టు సాధించేందుకు ఒక కొత్త నిర్వహణ ప్రణాళికను ఇరాన్ పార్లమెంటరీ భద్రతా కమిటీ ఆమోదించింది. ఈ ఇంధన మార్గం గుండా వెళ్లే నౌకలపై సుంకాలు విధించడం, అలాగే అమెరికా, ఇజ్రాయెల్ నౌకలను ఈ జలమార్గం గుండా వెళ్లకుండా నిషేధించడం వంటి చర్యలు ఈ ప్రణాళికలో ఉన్నాయని వాల్ స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది. ఈ ప్రణాళికలో మెరుగైన భద్రతా ఏర్పాట్లు, నౌకా భద్రతా నియమావళి, పర్యావరణ పరిరక్షణ చర్యలు వంటి అనేక కీలకాంశాలు ఉన్నాయి.

### టెక్ కంపెనీలే మా లక్ష్యం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపుల నేపథ్యంలో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కీలక హెచ్చరికలు చేసింది. హార్ముజ్ జలసంధిని తెరవకుంటే ఖర్గ్ ద్వీపం, విద్యుత్ కేంద్రాలను పేల్చి వేస్తామని ట్రంప్ హెచ్చరించగా.. తామేమీ తక్కువ కాదంటూ యాపిల్, మైక్రోసాఫ్ట్ సహా ఆ దేశానికి చెందిన 18 కంపెనీలపై దాడులు చేస్తామని ఐఆర్‌జీసీ బదులు హెచ్చరిక చేసింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమెరికాలోని టెక్ కంపెనీలే తమ ప్రధాన లక్ష్యమని ఐఆర్‌జీసీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇరాన్ భూభాగంపై జరిగిన దాడులకు ప్రతీకారంగా అమెరికాకు చెందిన టెక్నాలజీ, పారిశ్రామిక కంపెనీలపై ఏప్రిల్ 1 నుంచి (బుధవారం) దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. మైక్రోసాఫ్ట్, గూగుల్, యాపిల్, ఇంటెల్, ఐబీఎం, టెస్లా, బోయింగ్ సహా 18 కంపెనీల పేర్లను ఐఆర్‌జీసీ పేర్కొంటూ ఈ కంపెనీల ప్రాంతీయ కార్యకలాపాలను స్తంభింపచేస్తామని హెచ్చరించింది.

# రాయితీలు ఒప్పందాలు కాదు, సడలింపులే!

న్యూఢిల్లీ: ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన పన్ను రాయితీలను ఎప్పుడైనా ఉపసంహరించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒకసారి ప్రకటించిన పన్ను రాయితీ జీవితకాలం కొనసాగే హక్కు కాదని తేల్చిచెప్పింది. ఏ హక్కుతో ప్రభుత్వం ఆ రాయితీ ఇచ్చిందో అదే హక్కుతో ఉపసంహరించుకోవచ్చని మహారాష్ట్రకు సంబంధించిన కేసులో జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకొనే పరిశ్రమలకు మహారాష్ట్ర ప్రభుత్వం 1994లో రాయితీలను ప్రకటించింది. ఆ తర్వాత ఆర్థిక సమస్యల కారణంగా 2001లో ఉపసంహరించింది. దాంతో సొంతంగా ప్లాట్లు పెట్టుకొని తమకు అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటున్న కంపెనీలు ఇది అన్యాయమంటూ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. తాజాగా సుప్రీంకోర్టులో కేసు విచారణకు వచ్చింది. రాయితీలు ఒప్పందాలు కావని, అవి సడలింపులు మాత్రమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రభుత్వం మాట తప్పకూడదనే సిద్ధాంతం ఇక్కడ వర్తించదని చెప్పింది. రాయితీ ఉపసంహరణ పరిశ్రమనే తలకిందులు చేసే పరిస్థితి ఉంటే అన్యాయం అవుతుందని, అలాంటి పరిస్థితి లేనప్పుడు రాయితీ ఉపసంహరించుకొనే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనం కోసం ప్రభుత్వం ఏ నిర్ణయాన్నయినా ఏ దశలోనైనా మార్చుకోవచ్చని చెప్పింది.

# ట్యాంక్‌బండ్ శివకు సాయం అందించిన సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

శివ కుటుంబానికి డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కూడా స్పష్టం చేశారు. సీఎం చేతుల మీదుగా సాయం అందుకోవడం సంతోషంగా ఉందని ట్యాంక్‌బండ్ శివతోపాటు అతడి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

### చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డికి పరామర్శ

చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల రంజిత్ రెడ్డి గారి తల్లి చంద్రకళమ్మ గారు స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి గారు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, చంద్రకళమ్మ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

# ట్రాన్స్‌జెండర్ల' బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ: ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ సవరణ బిల్లు, 2026కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఈ బిల్లును గత వారం పార్లమెంటు ఉభయసభలు ఆమోదించిన విషయం తెలిసిందే. దీనిపై స్వలింగ, లింగమార్పిడి తదితర సమూహాలకు (ఎల్‌జీబీటీక్యూఐఏ ప్లస్) ప్రాతినిధ్యం వహించే సంస్థల నుంచేగాక, ప్రతిపక్షాల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీనికి ప్రధాన కారణం.. ట్రాన్స్‌జెండర్ గుర్తిం పు ప్రక్రియ వివాదాస్పదం కావటమే. అంతకుముందు, ఒక వ్యక్తి తనకు తాను ట్రాన్స్‌జెండర్‌గా ప్రకటించుకుంటే సరిపోయేది. కొత్త చట్టం ప్రకారం.. వైద్యపరీక్షలో నిర్ధారణ అనంతరం ధ్రువీకరణ పత్రం తీసుకుంటేనే ట్రాన్స్‌జెండర్‌గా గుర్తింపు లభిస్తుంది. అంతేకాదు, ఎవరినైనా ట్రాన్స్‌జెండర్‌గా ప్రకటించుకునేందుకు ఒత్తిడి చేసినా, శారీరకంగా హింసించినట్లు తేలినా ఈ చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయి. ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టటానికి ముందు కేంద్రం తమను సంప్రదించలేదని ఎల్‌జీబీజీక్యూఐఏ ప్లస్ సంస్థలు తెలిపాయి. 'జాతీయ ట్రాన్స్‌జెండర్ల మండలి' నుంచి ఇద్దరు సభ్యులు తమ పదవులకు రాజీనామా చేసి నిరసన వ్యక్తం చేశారు.




# నేటి నుంచే మార్పులు..

(మొదటి పేజీ తరువాయి)


ముఖ్యమైన పది అప్‌డేట్స్ ఇవే..

1. **ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్:** కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావడంతో, పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయ వివరాలను నమోదు చేసే ప్రక్రియలో మార్పులు ఉండవచ్చు. ముఖ్యంగా డిఫాల్ట్ పన్ను విధానం ఎంచుకునే వారికి మరిన్ని ప్రయోజనాలు అందే అవకాశం ఉంది.
2. **క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు:** చాలా బ్యాంకులు ఏప్రిల్ 1 నుంచి క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్ల నిబంధనలను సవరించాయి. అద్దె చెల్లింపులు లేదా ఇన్సూరెన్స్ ప్రీమియంలపై వచ్చే రివార్డ్ పాయింట్లలో కోత విధించే అవకాశం ఉంది.
3. **ఇన్సూరెన్స్ పాలసీల డిజిటలైజేషన్:** ఇక నుంచి అన్ని కొత్త బీమా పాలసీలను తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ రూపంలోనే జారీ చేయాల్సి ఉంటుంది. దీనివల్ల డాక్యుమెంట్లు పోగొట్టుకునే భయం ఉండదు.
4. **మ్యూచువల్ ఫండ్స్‌లో కేవైసీ:** మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడిదారులు తమ కేవైసీ వివరాలను అప్‌డేట్ చేసుకోవడం తప్పనిసరి. అధికారిక పత్రాల ప్రకారం కేవైసీ పూర్తి చేయని ఖాతాల నుంచి లావాదేవీలు నిలిచిపోయే ప్రమాదం ఉంది.
5. **గ్యాస్ సిలిండర్ ధరల సవరణ:** ప్రతి నెల ఒకటో తేదీన చమురు సంస్థలు ఎల్పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా గృహ అవసరాలకు వాడే గ్యాస్ ధరల్లో మార్పులు ఉండవచ్చు.
6. **డెబిట్ కార్డ్ వార్షిక రుసుము:** కొన్ని ప్రముఖ బ్యాంకులు డెబిట్ కార్డ్ నిర్వహణ ఖర్చులను పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఈ పెంచిన ధరలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయి.
7. **ఎన్పీఎస్ లాగిన్ భద్రత:** నేషనల్ పెన్షన్ సిస్టమ్ ఖాతాదారుల భద్రత కోసం టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ విధానాన్ని మరింత పటిష్టం చేశారు. ఇక నుంచి లాగిన్ అయ్యేటప్పుడు ఆధార్ ఆధారిత ధ్రువీకరణ అవసరం కావచ్చు.
8. **స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ వడ్డీ రేట్లు:** సుకన్య సమృద్ధి యోజన, పీపీఎఫ్ వంటి చిన్న మొత్తాల పొదుపు పథకాల వడ్డీ రేట్లను ప్రభుత్వం ప్రతి త్రైమాసికానికి(3నెలలు) ఒకసారి సమీక్షిస్తుంది. ఈ కొత్త రేట్లు ఏప్రిల్ నుంచి వర్తిస్తాయి.
9. **ఫాస్ట్‌ట్యాగ్ కేవైసీ:** మీ వాహనం ఫాస్ట్‌ట్యాగ్ కేవైసీ పూర్తి కాకపోతే, ఆ ఖాతాలు బ్లాక్ అయ్యే అవకాశం ఉంది. టోల్ ప్లాజాల వద్ద ఇబ్బందులు కలగకుండా ఉండాలంటే ముందే కేవైసీ పూర్తి చేసుకోవాలి.
10. **మందుల ధరల పెంపు:** అవసరమైన మందుల జాబితాలో ఉన్న కొన్ని రకాల ఔషధాల ధరలు హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది.

# ఆలయంలో తొక్కిసలాట

నలంద: బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఒక ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే కావడం గమనార్హం. 12 మందికి పైగా గాయపడ్డారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. చైత్ర మాసంలోని చివరి మంగళవారం కావడంతో, ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో మహిళలు మంగళవారం నాడు ఈ గుడికి వస్తుంటారు. నిర్వహణ లోపం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో మహిళలు స్పృహ తప్పిపోడిపోయిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. బాగా రద్దీగా ఉండడంతో అంబులెన్స్‌లు కూడా అక్కడకు చేరుకోవడం ఇబ్బందిగా మారింది. గాయపడిన వారికి స్థానికులు సపర్యలు చేస్తున్నారు. చేతులతో ఎత్తుకుని అంబులెన్స్‌ల వద్దకు తీసుకెళ్తున్నారు.

# ఒరాకిల్‌లో భారీగా ఉద్యోగాల కోత




న్యూయార్క్: ప్రపంచంలోనే అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఒకటైన 'ఒరాకిల్' భారీగా ఉద్యోగాల కోతకు తెరలేపింది. ప్రతి రోజూ పొద్దునే ఉద్యోగులకు లేఆఫ్ లెటర్స్ పంపుతున్నది. దాదాపు 30,000 మంది ఉద్యోగుల్ని ఇంటికి పంపుతున్నట్టు పలు నివేదికలు పేర్కొన్నాయి. భారత్, మెక్సికో సహా పలు ప్రాంతాల్లో ఒరాకిల్ కంప్యూటింగ్ వ్యాపారంపై దీని ప్రభావం పడుతున్నదని తెలిపాయి. మంగళవారం సోషల్‌మీడియా సైట్లలో ఒరాకిల్ ఉద్యోగులు మాట్లాడుతూ, తమ సహోద్యోగుల్లో చాలామందికి తెల్లవారుజామున 6 గంటలకే లేఆఫ్ తెలియజేస్తూ ఈమెయిల్స్ వచ్చాయని అన్నారు. గత 20 ఏండ్లుగా పనిచేస్తున్న తనకు ఉదయం 5 గంటలకు లేఆఫ్ మెయిల్ పంపారని రెడిట్‌లో ఓ ఉద్యోగి తెలిపాడు.

# ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో పొగలు

లఖ్‌నవూ: పశ్చిమబెంగాల్‌లోని బాగ్‌డోగ్రా నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం మంగళవారం సాయంత్రం సాంకేతిక కారణాలతో లఖ్‌నవూ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. విమానం గాలిలో ఉండగానే పొగలు రావడంతో పైలట్ మేడే కాల్ సంకేతాలు ఇచ్చారు. ఆ వెంటనే లఖ్‌నవూలోని చౌదరి చరణ్ సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి తరలించి అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 148 మంది ప్రయాణిస్తున్నారు. ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నట్టు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి తెలిపారు. విమానంలో ఎలక్ట్రానిక్ పరికరాలను భద్రపరిచే ప్రత్యేక విభాగం ఏవియానిక్స్ బేలో పొగలు రావడం గమనించినట్టు తెలుస్తోంది. ఆ సమయంలో ఆరుగురు సిబ్బంది కూడా విమానంలో ఉన్నారు. ప్రయాణికుల భద్రతే తమకు ముఖ్యమని, ఢిల్లీ బయలుదేరిన విమానంలో స్మోక్ అలర్ట్‌తో లఖ్‌నవూలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసినట్టు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి తెలిపారు. ప్రయాణికులందరూ క్షేమమేనని, విమానం దిగగానే వారందరికీ రిఫ్రెష్‌మెంట్ ఏర్పాటు చేశామని, ప్రత్యేక విమానంలో వారిని ఢిల్లీకి పంపుతున్నామని చెప్పారు. ప్రయాణికులకు ఏర్పడిన అసౌకర్యానికి చింతిస్తున్నామని అన్నారు. కాగా, ఘటన అనంతరం విమానాన్ని ఎయిర్‌క్రాఫ్ట్ ఆన్ గ్రౌండ్‌గా ప్రకటించి పూర్తిస్థాయి తనిఖీలు చేపట్టారు. అవసరమైన మరమ్మతుల అనంతరం తిరిగి ప్రయాణం సాగించనుంది.

# ఒకేసారి 3నెలల రేషన్

(మొదటి పేజీ తరువాయి)

### ఉమ్మడి నల్లగొండలో 11,60,795 రేషన్ కార్డులు.. 66,826.389 మెట్రిక్ టన్నులు

మూడు నెలలకు సంబంధించి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు 66,826. 389 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కేటాయించారు.సాధారణంగా నెలకు 22వేల మెట్రిక్ టన్నులు కేటాయిస్తారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 11,60,795 రేషన్ కార్డులు ఉండగా35,09,917 యూనిట్లు ఉన్నాయి. ఒక్కో యూనిట్కు నెలకుఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు.

### మార్పులు చేర్పులు తాత్కాలికంగా బంద్..

నూతన రేషన్ కార్డులు, యూనిట్ల చేర్పు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుండగా ఉమ్మడి జిల్లాలో కార్డులు, యూనిట్లసంఖ్య ప్రతి నెలా పెరుగుతూనే ఉంది. దీంతో ఏప్రిల్, మే,జూన్ నెలల్లో కొత్త కార్డులు పొందే వారు బియ్యం పొందేందుకు జులై నెల వరకు ఆగాల్సి ఉంటుంది. మార్చి 25 వరకు వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిగణలోకి తీసుకొని మార్పులు చేర్పులు చేపట్టారు. మరో మూడు నెలల వరకు ఎలాంటి మార్పు చేర్పులు జరగవని అధికారులు పేర్కొంటున్నారు.

### ఉమ్మడి జిల్లాలో 11,60,795 రేషన్ కార్డులు

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పేదలందరికీ ఆహార భద్రత అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తృతం చేస్తోంది. 18 పురపాలికలు, ఒక కార్పొరేషన్తో పాటు 1,782 గ్రామపంచాయతీల్లో చౌకధరల దుకాణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇటీవల విడుదల చేసిన రాష్ట్ర సామాజిక,ఆర్థిక సర్వే గణాంకాల ప్రకారం ఉమ్మడి జిల్లాలో రేషన్ కార్డుల సంఖ్య 11,60,795 దాటింది. ఇందులో 10,95,138 ఆహారభద్రత కార్డులు,63,636 అంత్యోదయ అన్నయోజన(ఏఏవై) కార్డులుండగా, యాదాద్రిమినహా నల్లగొండ , సూర్యాపేటలో 94 అన్నపూర్ణ (ఏఏపీ) కార్డులుఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులకు ప్రతి నెల రేషన్ సరకులు పంపిణీ చేసేందుకు 2,177 చౌకధరల దుకాణాలు ఉన్నాయి.

అత్యధికం: రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దుకాణాలు అత్యధికంగా ఉన్నజిల్లాల పరంగా 1,051 దుకాణాలతో నల్గొండ జిల్లా ముందుంది.కార్డుల పరంగా రాష్ట్రంలో నాలుగో స్థానంలో ఉంది.

### దొడ్డు బియ్యం నిల్వలు.. ఆందోళనలో డీలర్లు

చౌక ధరల దుకాణాల్లో దొడ్డు బియ్యం నిల్వలు పేరుకుపోయి డీలర్లు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ టెండర్ ప్రక్రియ త్వరితగతిన చేపట్టకపోవడంతో దొడ్డు బియ్యం నిల్వలు ఉండిపోయి డీలర్లు ఇబ్బందులు పడుతున్నారు. సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వం చేపట్టడంతో అప్పటినుంచి దొడ్డు బియ్యం రూ.కోట్ల విలువైన బియ్యంనిల్వ ఉంది. సూర్యాపేట 12,185 క్వింటాళ్లు, నల్లగొండలో 9,545 క్వింటాళ్లు, యాదాద్రి భువనగిరిలోసుమారు 16 వేల క్వింటాళ్లు నిల్వ ఉన్నాయి. నిల్వలభద్రత కష్టంగా మారిందని, ప్రభుత్వం స్పందించివెంటనే వాటిని తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### డీలర్ల కమిషన్ ఏది



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,177 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం ఒక్కొక్క లబ్ధిదారునికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యాన్ని అందించాల్సిన బాధ్యత డీలర్ల పై ఉంది డీలర్ల కమిషన్ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు సగం సగం ఇచ్చే విధంగా వ్యవస్థను రూపొందించారు. క్వింటాలుకు 140 రూపాయలు ఇస్తుండగా. కేంద్రం 70 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 70 రూపాయలు చెల్లించాల్సి ఉండగా గత మూడు నెలలుగా కేంద్రం నుంచి రాష్ట్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదని. డీలర్లు పేర్కొంటున్నారు.




# భర్త రెండో పెళ్లి చేసుకున్నాడని.. కన్నకొడుకులను చంపి తల్లి ఆత్మహత్య!

(మొదటి పేజీ తరువాయి)

స్రవంతి(28)కి 13ఏళ్ల క్రితం వివాహమైంది. ప్రవీణ్, స్రవంతి దంపతు లకు కార్తీక్ (10) కౌశిక్ (8) అనే కుమారులు ఉన్నారు. బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చిన ఈ దంపతులు కూకట్‌పల్లి పరిధిలోని కైత్లాపూర్ రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉం టున్నారు. ప్రవీణ్ డ్రైవర్‌గా పనిచేస్తూనే కోర్క టింగ్ సివిల్ పనులకు కూడా వెళుతుంటాడు. కొన్నాళ్లపాటు వీరి కాపురం సజావుగానే సాగింది. అయితే, ప్రవీణ్ రెండేళ్ల క్రితం చెన్నారావుపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహేశ్వరి (సోనీ) అనే యువతిని పెళ్లి చేసుకున్నాడు. దీంతో ప్రవీణ్- స్రవంతి దంపతుల మధ్య గొడవలు మొదలయ్యాయి. కొన్నాళ్ల కాపురం తర్వాత సదరు యువతి ప్రవీణ్‌ను వదిలి వెళ్లిపోయింది. ప్రస్తుతం ప్రవీణ్.. తన మొదటి భార్య స్రవంతితోనే ఉంటున్నాడు. అయితే, దంపతుల మధ్య గొడవలు పెరగ్గా... స్రవంతి పిల్లలిద్దరినీ తీసుకొని నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ నుంచి పుట్టింటికి వెళ్లిపోయింది. భర్త ప్రవీణ్‌తో జరుగుతున్న గొడవలను తన తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో గ్రామంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించి ప్రవీణ్‌ను మందలించారు. అనంతరం స్రవంతి, పిల్లలను తీసుకొని ప్రవీణ్ సోమవారం మధ్యాహ్నానికి హైదరాబాద్ చేరుకున్నాడు. అయితే, మంగళవారం ఉదయం భార్యభర్తల మధ్య మరోసారి గొడవ తలెత్తింది. అనంతరం డ్యూటీకి వెళ్లిన ప్రవీణ్ మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చేసరికి స్రవంతి, ఇద్దరు పిల్లలతో సహా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకొని ఉంది. విషయం తెలిసి ఘటనా స్థలికి చేరుకున్న బాలానగర్ ఏసీపీ నర్షరెడ్డి వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు. అయితే, ప్రవీణ్ తనని చంపేస్తానని బెదిరిస్తున్నాడని స్రవంతి తన సోదరుడికి పంపిన వీడియోను పోలీసులు స్రవంతి మొబైల్ ఫోన్‌లో గుర్తించారు. కాగా, పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య చేసుకుందనే విషయం తెలిసి ఆగ్రహించిన స్రవంతి కుటుంబసభ్యులు బోడ మాణిక్యం తండాకు చేరుకొని ప్రవీణ్ ఇంటికి నిప్పు పెట్టినట్టు .

# భార్య, ఇద్దరు పిల్లలపై భర్త దాడి

ఆమనగల్లు, (వార్త వేదిక సూర్య)-మార్చి 31:

మద్యం మత్తులో ఓ వ్యక్తి మృగంలా మారాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో విచక్షణ కోల్పోయి.. భార్య, నిద్రలో ఉన్న తన ఇద్దరు పిల్లలను రోకలితో కొట్టాడు. ఈ దెబ్బకు భార్యతోపాటు ఆ పిల్లల్లోని ఆరేళ్ల కుమారుడు ప్రాణాలు కోల్పోగా.. కుమార్తె ఆస్పత్రిపాలైంది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం పులిగోనిపల్లి తండాలో సోమవారం రాత్రి ఈ ఘటన జరిగింది. పులిగోనిపల్లి తండాకు చెందిన బాణావత్ రాంద్‌సనాయక్‌కు రాంనుంతల తండాకు చెందిన కవిత(32)తో కొన్నేళ్ల క్రితం వివాహమైంది. వీరికి పావని(12), పవిత్ర(10), ప్రణీత(8), హర్ష(6) అనే పిల్లలు ఉన్నారు. రాంద్‌సనాయక్ ఆమనగల్లు సూర్యలక్ష్మి కాటన్ మిల్లులో కార్మికుడు కాగా అనిత కూలి పనులకు వెళ్తూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటుంది. పవిత్ర, పావని ఆమనగల్లులో ఓ హాస్టల్ ఉంటూ చదువుకుంటున్నారు. ఇందులో పవిత్ర.. రాంద్‌సనాయక్ పక్కింటిలోనే ఉంటున్న తమ నాయనమ్మ ఇంట్లో ప్రస్తుతముంది. ప్రణీత, హర్ష మాత్రం తల్లిదండ్రుల వద్దే ఉంటున్నారు.

సంచిక: 305 వార్త వేదిక సూర్య || యాదాద్రి భువనగిరి బుధవారం, ఏప్రిల్ 01, 2026 ||



## బీజేపీ నాయకుడి ఫిర్యాదుతో కదిలిన జలమండలి

### - మరమ్మత్తులు పూర్తి

మైలర్ దేవ్ పల్లి, మర్చి 31 ( వార్త వేదిక సూర్య ) :



మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని దుర్గానగర్‌లో కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యపై అధికార యంత్రాంగం స్పందించింది. సోమవారం బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి పత్రిక ప్రకటన ద్వారా సమస్యను ప్రస్తావించగా, మంగళవారం జలమండలి అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. జలమండలి డీజీఎం మహేష్, మేనేజర్ ఖాదర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సూపర్‌వైజర్ వినయ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సిబ్బందితో కలిసి డ్రైనేజీ లైన్లను శుభ్రపరిచి, అవసరమైన మరమ్మత్తులు నిర్వహించారు. ఈ చర్యలతో స్థానిక ప్రజలకు ఉపశమనం కలిగింది. సమస్యను త్వరగా పరిష్కరించిన అధికారులను స్థానికులు అభినందించారు. ఇకపై ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తోకల శ్రీనివాస్ రెడ్డి నియామకం

మైలర్ దేవ్ పల్లి,మర్చి 31 (వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్షులు ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కి మరియు పార్టీ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయి నుంచి సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు..

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### ఎస్ఐ. ఎం.సంజీవ రెడ్డి

గట్టుప్పల.మార్చి31.వార్త వేదిక సూర్య:



మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సంజీవ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గట్టుప్పల మండల కేంద్రం లో ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లను పట్టుకొని స్టేషన్ కు తరలించి తల్లిదండ్రుల సమక్షంలో మైనర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.మైనర్లు వాహనం నడపడం లో ఉత్సుకత తో వ్యవహరించి వేగంగా ప్రమాదకరంగా నడపడం వల్ల ప్రమాదల బారిన పడుతున్నారని ఎస్ ఐ తెలిపారు.మైనర్లు వాహనాలు డ్రైవ్ చేసి ఇకపై పట్టుబడితే బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రోడ్డు భద్రత హెల్మెట్ ధరించాలని రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. తనిఖీలో పోలీసు అధికారులు వెంకటేశ్వర్లు,సత్యనారాయణ, కొండల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# ఆక్రమణల కోరల్లో మణికొండ 'ఎల్లమ్మ చెరువు'





### బిల్డర్ల కబ్జాలో బఫర్ జోన్.. కనుమరుగైన 7 బావులు

### మురుగు కూపంగా మారిన వైనం.. స్థానికుల ఆవేదన

### హైడ్రా స్పందించి చెరువును కాపాడాలి: బి.ఆర్.ఎస్ నాయకుల డిమాండ్

మైలర్ దేవ్ పల్లి, మర్చి 31 ( వార్త వేదిక సూర్య ) :

ప్రకృతి సిద్ధమైన జలవనరులు ఆక్రమణల పర్వంలో కనుమరుగవుతున్నాయి. మణికొండ పరిధిలోని సర్వే నంబర్ 215లో 22 ఎకరాల 26 గుంటల విస్తీర్ణంలో ఉన్న 'ఎల్లమ్మ చెరువు' నేడు ఆక్రమణలకు గురై కుంచించుకుపోతోందని భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ చేపట్టిన 'ప్రజలతో ప్రజల కోసం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం బి.ఆర్.ఎస్ నాయకులు ల్యాంకో హిల్స్ సమీపంలోని ఎల్లమ్మ చెరువును సందర్శించి, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు.

ఒకప్పుడు దుర్గం చెరువు, మల్కం చెరువు, ఖాజాగూడా నుంచి వచ్చే జల ప్రవాహం ఎల్లమ్మ చెరువు, బుల్కాపూర్ నాలా, పందెం వాగు మీదుగా మూసీ నదిలో కలిసేదని, ఈ సహజ సిద్ధమైన గొలుసుకట్టు వ్యవస్థ నేడు ఆక్రమణల వల్ల చిన్నాభిన్నమైందని నాయకులు పేర్కొన్నారు. చెరువు పరిసరాల్లోని బఫర్ జోన్ స్థలాలు బిల్డర్ల కబ్జాలోకి వెళ్లాయని, గతంలో ఉన్న 7 వ్యవసాయ బావులు పూర్తిగా పూడ్చివేయబడ్డాయని స్థానికులు రామ్ రెడ్డి, రాఘవ రెడ్డి, లక్ష్మణ్ నాయకుల దృష్టికి తెచ్చారు.

ప్రస్తుతం చెరువు మొత్తం డ్రైనేజీ నీటితో నిండిపోయిందని, వర్షపు నీరు వెళ్లాల్సిన అలుగు కాస్తా మురుగునీటి పైపుగా మారిందని నాయకులు విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే మిగిలిన చెరువు కూడా అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఎల్లమ్మ చెరువును కాపాడేందుకు 'హైడ్రా'అధికారులు తక్షణమే రంగంలోకి దిగి సర్వే నిర్వహించాలని బి.ఆర్.ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# మహాలక్ష్మి పథకం ఒక విప్లవం





### : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### రూ. 10 వేల కోట్ల మైలురాయిని చేరడం హర్షణీయం..

### శంషాబాద్ బస్టాండ్‌లో ఘనంగా సంబరాలు

మైలర్ దేవ్ పల్లి, మర్చి 31 ( వార్త వేదిక సూర్య ) :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం అద్భుత విజయానికి ప్రతీకగా నిలుస్తోందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు రూ. 10,000 కోట్ల విలువైన ఉచిత ప్రయాణాల మైలురాయిని అధిగమించిన సందర్భంగా, శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో మంగళవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9, 2023న ప్రారంభించిన ఈ పథకం, నిన్నటితో (మార్చి 30, 2026) పది వేల కోట్ల రూపాయల విలువైన ప్రయాణాల రికార్డును విజయవంతంగా సొంతం చేసుకుంది. ఈ విజయోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే , ఆర్టీసీ అధికారులు, మహిళా ప్రయాణికులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఐదుగురు సాధారణ మహిళా ప్రయాణికులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేకంగా గుర్తించారు. వారిని శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో మహిళా ప్రయాణికులు పాల్గొని పథకం పట్ల తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్, వీడ్కోలు

### కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ డా హేమ సామల

సికింద్రాబాద్, మార్చి 31(వార్త వేదిక సూర్య)





సీతాఫలమండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫెషర్స్ మరియు వీడ్కోలు కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ డా. హేమ సామల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..యువతే దేశ భవిష్యత్తుకు బలమైన శక్తి అని, విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ తమ లక్ష్యాలను సాధించాలని కోరారు.మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సహకారంతో కళాశాల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఫ్రెషర్స్‌కు స్వాగతం పలుకుతూ, వీడ్కోలు పొందుతున్న విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కోరుతూ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.బంగ్లా భారతి,అధ్యాపకులు డా.జైపాల్, డా.సైదులు, డా.రాజు, శివనారాయణ ,వెంకటేశం, రజిని, సరోజా, విమల దేవీ, డా.ఏడవల్లి సైదులు,డా.కిషోర్,విద్యార్థులు పాల్గొన్నారు

# భారతీయ సంస్కృతి పరిరక్షణే లక్ష్యం

### : పసుమర్తి సౌజన్యకు 'సనాతన అవార్డు' ప్రదానం




మైలర్ దేవ్ పల్లి, మర్చి 31 ( వార్త వేదిక సూర్య) :



భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందించడంలో పసుమర్తి సౌజన్య చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఆమెకు 'సనాతన అవార్డు-2026'ను ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని కేశవ్ మెమోరియల్ లా కాలేజీ వేదికగా రిఫ్లెక్షన్ భారత్ ఛానల్ సీఈఓ అమోఘ దేశపతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'సనాతన సదస్సు'లో ఈ అవార్డును అందజేశారు. నేటి డిజిటల్ యుగంలో పిల్లలకు ఆధ్యాత్మికతను దగ్గర చేసేందుకు సౌజన్య ' మైస్టికల్ టాలె ' అనే సోషల్ మీడియా వేదికను ప్రారంభించారు. రామాయణ, మహాభారత ఘట్టాలను, దశావతార కథలను చిన్నారులకు అర్థమయ్యే రీతిలో శ్లోకాలతో బోధించడం ఈ సంస్థ ప్రత్యేకత. ముఖ్యంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న 'ఉచిత భగవద్గీత పాఠశాల' ద్వారా చిన్నారుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందిస్తున్నారు. కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, పిల్లల సమగ్ర ఎదుగుదల కోసం "బాల శిక్ష హోలిస్టిక్ క్యారెక్టర్ బిల్డింగ్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్" పేరుతో సరికొత్త కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన శిక్షణను అందిస్తున్నారు

సౌజన్య సేవలను అభినందిస్తూ భరతవర్ష ప్రతినిధి దువ్వాడ శివ ప్రసాద్, హిందూ జనశక్తి లలిత్ కుమార్, శివశక్తి కరుణాకర్ ఆమెను సనాతన అవార్డుతో సత్కరించారు. పెద్దల ఆశీస్సులు, శ్రేయోభిలాషుల ప్రోత్సాహంతో తన ప్రయాణం కొనసాగుతోందని, భారతీయ సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయడమే తన లక్ష్యమని పసుమర్తి సౌజన్య ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ప్రార్థనలకు ఆటంకం కలిగిస్తే సహించేది లేదు

### : పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

### రాజేంద్రనగర్ బిఆర్ఎస్ ఇన్ఛార్జ్ పట్ల అధికారులకు హెచ్చరిక

మైలర్ దేవ్ పల్లి, మర్చి 31 ( వార్త వేదిక సూర్య ) :





రాజేంద్రనగర్ నియోజకవర్గం బుద్వేల్ గ్రామంలోని క్రైస్తవ సోదరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా అధికారులు వ్యవహరించడం సరికాదని, వారికి అన్యాయం జరిగితే సహించేది లేదని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. బుద్వేల్ గ్రామంలోని రాజేంద్రనగర్ ప్రధాన రహదారిలో, జి హెచ్ ఎం సి జోనల్ ఆఫీస్ పక్కన ఉన్న స్థలంలో గత 60 ఏళ్లుగా క్రైస్తవ సోదరులు ఈస్టర్ ప్రార్థనలు జరుపుకుంటున్నారు. ఈ ఏడాది కూడా ప్రార్థనల కోసం స్థలాన్ని సిద్ధం చేస్తుండగా, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు అకస్మాత్తుగా వచ్చి అడ్డుకున్నారు. ప్రార్థనలకు ఆటంకం కలిగించేలా చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని, బాధితులకు అండగా నిలిచారు. నిర్మాణ పనులను అడ్డుకున్న ఆయన, అక్కడికక్కడే పోలీస్ మరియు విశ్వవిద్యాలయ అధికారులతో మాట్లాడారు. ప్రజల సెంటిమెంట్లతో ముడిపడి ఉన్న ఈ స్థలంలో ప్రార్థనలు పూర్తయ్యే వరకు ఎలాంటి కట్టడాలు చేపట్టవద్దని కరాకండిగా చెప్పారు. స్థానిక ప్రజలతో చర్చించకుండా పనులు ఎలా మొదలుపెడతారని అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్న అధికారులపై మా ప్రభుత్వం రాగానే కఠిన చర్యలు తీసుకుంటాం. ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు అని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుద్వేల్ గ్రామస్తులతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని అధికారుల తీరుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.

# రోడ్డు భద్రతపై అవగాహన

**-- డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం**

**రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత గమ్యాన్ని చేరుకోండి.**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**




నల్గొండ టౌన్ మార్చి 31 /వార్త వేదిక సూర్య/

రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా కొండ మల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో





విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా కొండమల్ల పల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించబడినవి. వాహనం నడిపే సమయంలో కంటి చూపు స్పష్టంగా ఉండటం అత్యంత ముఖ్యమని దృష్టిలో ఉంచుకొని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో నిపుణులైన నేత్ర వైద్యులు డ్రైవర్ల కంటి చూపును పరీక్షించారు. దూరం మరియు సమీప చూపు (ఎఱంఅశీఅ ుఎర్), కలర్ విజన్ పరీక్ష, కంటి ఒత్తిడి (జుఎవ్రాతీవంంబతీవ) పరీక్షలు నిర్వహించారు. రాత్రి సమయంలో వాహనం నడిపే డ్రైవర్లకు ప్రత్యేకంగా నైట్ విజన్ సమస్యలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మాట్లాడుతూ, "డ్రైవర్‌కు కంటి చూపు సరిగా లేకపోతే అది ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతుంది. ప్రతి డ్రైవర్ నిర్దిష్ట కాల వ్యవధిలో ఒకసారి అయినా కంటి పరీక్ష చేయించుకోవాలని అన్నారు. ఇది తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే చర్య" అని పేర్కొన్నారు. ఈ ఉచిత నేత్ర పరీక్షల శిబిరానికి భారీ సంఖ్యలో ఆటో, లారీ, ట్రాక్టర్ మరియు ఇతర వాహనదారులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. రోడ్డు భద్రతలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు నివారణ గురించి మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలను పైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. డ్రైవర్లు ప్రయాణానికి ముందు వాహనాల సాంకేతిక పరిస్థితిని తనిఖీ చేయాలని, అలసటతో లేదా నిద్రమత్తులో వాహనం నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించాలి అని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన వ్యక్తులను ప్రాథమిక చికిత్స నిమిత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలు డాక్టర్లు ద్వారా సీపీఆర్ పైన అవగాహనా కల్పించడం జరిగింది. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, రోడ్డు వెంట ఉన్న ప్రతి గ్రామంలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి వారి సూచనలు సలహాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేస్తున్నామని, "సురక్షిత ప్రయాణం -- సంతోషకర గమ్యం" అనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని జిల్లా ఎస్పీ గారు పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, కొండ మల్లేపల్లి సీఐ నవీన్ కుమార్, ఎస్సై రమేష్, డిటిఆర్బి రిటైర్ సీఐ అంజయ్య, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, వైద్య బృందం, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం ఇచ్చిన దుగ్యాల గ్రామ ప్రజలు

దేవరకొండ మార్చి 31 (వార్త వేదిక సూర్య):-



నల్గొండ జిల్లా పెద్ద అడిచర్లపల్లి మండలం దుగ్యాల గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను కాపాడాలని అంటూ దుగ్యాల ల గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి మెగావాతు శ్రీనుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు మాట్లాడుతూ దుగ్యాల గ్రామంలో నూతనంగా చేసినటువంటి హనుమాన్ వెంచర్ ను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రామపంచాయతీకి రావాల్సినటువంటి వాటాను ఇవ్వకుండా అక్రమ వెంచర్లు చేసుకున్న వారిపై చర్యలు తీసుకుని గ్రామపంచాయతీకి రావాల్సినటువంటి 10% వాటాను ఇవ్వాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి వివేకానంద యూత్ క్లబ్ ను కొందరు కావాలనే కొన్నామంటూ తప్పుడు పత్రాలు సృష్టిస్తూ కబ్జా చేస్తున్నారని అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది . తదనంతరం అట్టి భూమిలో ప్రభుత్వ భూమి అమ్మడంరాదు కొనడం రాదు అంటూ ఫ్లెక్సీలు కట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా సరే ప్రభుత్వానికి సంబంధించినటువంటి స్థలాలను కొన్న అమ్మిన అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎర్ర సైదులు నరబోయిన నారాయణ, వరికుప్పల గోవర్ధన్, బుర్రి వెంకన్న మాజీ సర్పంచ్ ఆడెపు నరసింహ, ఇద్దయ్య, రామచంద్రం, అంకులయ్య, ఎర్ర రవి, మండల మల్లయ్య, షేక్ నిరంజన్, ఖమ్మంపాటి వెంకన్న, వివేకానంద యూత్ క్లబ్ దుగ్యాల గ్రామ ఉపాధ్యక్షులు కోమండ్ల కృష్ణయ్య, ఎర్ర అంజయ్య, వెంకటయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



## మహాలక్ష్మి పథకం విజవంతం

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా వెయ్యి కోట్ల రూపాయలు ఆదా**

**- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

దేవరకొండ మార్చి 31 (వార్త వేదిక సూర్య):-



ప్రజాపాలన ప్రగతి పథం అనే నినాదంతో ప్రారంభించిన

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించి వెయ్యి కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ – దేవరకొండ వారి ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

అనంతరం సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారం రోజుల్లోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు ఆర్థిక భారం లేకుండా స్వేచ్ఛగా ప్రయాణిస్తూ, తమ దైనందిన అవసరాలను సులభంగా నిర్వహించుకుంటున్నారని పేర్కొన్నారు.

మహిళల సాధికారత దిశగా ఇది ఒక కీలకమైన అడుగు అని, ఈ పథకం వల్ల మహిళల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు కూడా పెరుగుతున్నాయని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు ప్రయాణించే మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని అన్నారు.

ఇకపై కూడా ప్రజల సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, ప్రతి మహిళ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

అనంతరం ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందిన మహిళలను ఆయన శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్, మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, ఆర్.ఎం (ఎం) నల్లగొండ భీంరెడ్డి, డీఎం విజయ కుమారి, వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి, ఆర్టీసీ సిబ్బంది, మహిళలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్గొండ టౌన్ మార్చ్ 31 /వార్త వేదిక సూర్య/




ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి ..దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, స్టేషన్ పరిధిలోని పరిస్థితులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్ విభాగం, లాక్ అప్, ఎస్.హెచ్.ఓ గది తదితర విభాగాలను జిల్లా ఎస్పీ పరిశీలించి, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న మరియు నమోదైన కేసుల వివరాలు, స్టేషన్



రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్రంగా విచారణ చేసి, చట్ట ప్రకారం నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ప్రజా ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణ స్పందన చూపాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్లూ కోల్ట్ మరియు పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించి, మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్ మరియు డయల్ 100 సేవల వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

అలాగే, అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, నాంపల్లి సీఐ రాజు, చింతపల్లి ఎస్.ఐ రామూర్తి, మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరో వార్డులో మంచినీటి బోరు సమస్య పరిష్కరించిన సర్పంచ్ యుగంధర్ రెడ్డి

దేవరకొండ మార్చ్ 31 ( వార్త వేదిక సూర్య):-




నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ రోడ్డు పోస్ట్ ఆఫీస్ దగ్గర 6 వార్డులో వాటర్ సమస్య తలెత్తడంతో వార్డు నెంబర్ ఊరే నరేష్ దృష్టికి ప్రజలు తీసుకెళ్లడంతో వెంటనే సర్పంచి దృష్టికి వార్డు నెంబర్ తీసుకోవడంతో సర్పంచ్ యుగంధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పోస్ట్ ఆఫీస్ వద్ద వాటర్ సమస్య ఉంది అని చెప్పగానే స్పందించి నా సర్పంచి వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడొద్దు అని వెంటనే పాత బోరుని మరమ్మతులు చేయించి అక్కడ ఉన్న వార్డు ప్రజలకు తాగునీరు అందించి సమస్యని పరిష్కరించిన సర్పంచికి వార్డు నెంబర్ కి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్స్ ఊరే నరేష్ లింగం కొండల్ మల్లేష్ రాఘవేందర్ అంజి కాలినివాసులు తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ మార్చి 31 (వార్త వేదిక సూర్య):-





దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఇటీవల చోటుచేసుకున్న విషాదకరమైన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మంగళవారం నాడు పరామర్శించారు

నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల విషయం తెలిసిన వెంటనే ఆయన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని పోస్టుమార్టం కోసం ఉంచిన మృతదేహాలకు నివాళులు అర్పిస్తూ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ కఠిన సమయంలో తాము ఒంటరిగా లేరని వారికి ధైర్యం చెప్పి, ప్రభుత్వం వారి వెంటే ఉంటుందని హామీ ఇచ్చారు

ఈ సందర్భంగా డాక్టర్లు, పోలీసు అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రమాదాలకు గల కారణాలను సమగ్రంగా పరిశీలించాలని, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు

ప్రభుత్వం ఎల్లప్పుడూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శి ఉపాధ్యాయులు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్







దేవరకొండ మార్చ్ 31 (వార్త వేదిక సూర్య):-

38 సంవత్సరాలపాటు ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో సేవలందించి మంగళవారం నాడు దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందుతున్న శ్రీమతి రెబెకా సదానందం ని గౌరవప్రదంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు అట్టడుగు వర్గాల నుండి విద్యను ఆయుధంగా తీసుకుని ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించిన శ్రీమతి రెబెకా సదానందం గారు మూడు దశాబ్దాలకు పైగా కాలం పాటు అపారమైన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావంతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన మహనీయురాలని కొనియాడారు. గ్రామీణ ప్రాంత బాలికలకు విద్యా ప్రాధాన్యతను చాటి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని ఆయన అభినందించారు ఇలాంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శమని, వారి సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తూ, ఉపాధ్యాయుల పాత్రను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. అనంతరం శ్రీమతి రెబెకా సదానందం గారికి పుష్ప గుచ్చం అందించి, శాలువాలతో సన్మానం చేసి, విశ్రాంత జీవితం ఆరోగ్యకరంగా, సుఖ శాంతియుతంగా కొనసాగాలని ఆయన కాంక్షించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి ఆలంపల్లి నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి మురళి, ఎంఇఓ మాతృ నాయక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ ను విడుదల చేస్తూ, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి



## లేని పక్షంలో ఎస్ఎస్సి స్పాట్ వాల్యుయేషన్ ను బహిష్కరిస్తాం.

## పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్.



నల్లగొండ బ్యూరో, మార్చి 31 (వార్తా వేదిక సూర్య )

కట్టంగూర్ మండల కేంద్రం లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు గా పనిచేస్తున్న కొడారి రాణి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిదులు గా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ పొందుతున్న కొడారి రాణి 30 సంవత్సరాలు విద్యారంగానికి అందించిన సేవలను ప్రశంసిస్తూ వారికి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలపై వారు స్పందిస్తూ, ఇటీవల కాలంలో రిటైర్మెంట్ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు రాకపోవడం వలన కొంతమంది ఉపాధ్యాయులు బలవన్మరణా లకు సైతం పాలు పడ్డారని వారు తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అనేవి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు దయతో ఇచ్చే నజరాణాలు కాదు అని, అవి ఉద్యోగుల కష్టార్జితం అని అన్నారు. ఉపాధ్యాయులకు అందించే పిఆర్సి గడువు ముగిసిన గాని, పి ఆర్ సి పూర్తి నివేదిక పిఆర్సి కమిటీ దగ్గర రెడీగా ఉన్న గాని,మళ్లీ ఆరు నెలలు పొడిగించడం విడ్డూరంగా ఉంది అన్నారు. డి ఎ ల మీద డిఏలు పోగుపడుతుంటే ఉద్యోగ ఉపాధ్యాయులు ఇంకా ఎంతకాలం ఓపిక సహనంతో ఉండాలని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందిస్తూ పి ఆర్ సి ప్రకటన, ఉపాధ్యాయులకు ఇచ్చే కుల గణన మరియు ఎస్ఎస్సి స్పాట్ వాల్యుయేషన్ కి సంబంధించిన రెమ్యూనరేషన్ మరియు ఇతర పెండింగ్ బిల్స్ అన్ని కూడా వెంటనే విడుదల చేయాలని అన్నారు. లేని పక్షంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఈరోజు నుండి జరిగే ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్ ను బహిష్కరిస్తూ, ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం అవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ గ్రామ ఉపసర్పంచ్ గుండు రాంబాబు వార్డ్ మెంబర్ అయితగోని సైదమ్మ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి అంబటి అంజయ్య గారు పిఆర్టి యు కట్టంగూరు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి వెంకటరమణ చింతకాయల పుల్లయ్య, మండల శాఖ మాజీ అధ్యక్షులు నీలా కనకయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిన్ని శ్రీనివాస్ విట్టల్ కుమార్ సమ్మెటి తిరుమలేష్ మహిళా ఉపాధ్యక్షురాలు మహాలక్ష్మి, రామచంద్రయ్య, ఆందోని,షరీఫ్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నిరాధార ఆరోపణలను నమ్మొద్దు

## నాణ్యమైన విద్యను అందించేందుకే కొండమల్లేపల్లి లో ఎస్పీఆర్ పాఠశాల ఏర్పాటు చేశాం

దేవరకొండ, మార్చి 31 (వార్త వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి లో నాణ్యమైన విద్యను అందించేందుకు 2026- 27 సంవత్సరానికి గాను ఎస్ పి ఆర్ మూడవ బ్రాంచ్ ను కొండమల్లేపల్లి లోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశామని నిర్వాహకులు వరప్రసాద్ పేర్కొన్నారు.మాపై ఓ పాఠశాల చేసిన నిరాధార ఆరోపణలను నమ్మవద్దని,నాణ్యమైన విద్యను కొండమల్లేపల్లి మండల విద్యార్థులకు అందించేందుకే నూతనంగా ఎస్ పి ఆర్ పాఠశాలను ఏర్పాటు చేశామని నిర్వాహకులు వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పిఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు 2025 జూలై 7న మా పాఠశాలకు తెలంగాణ ప్రభుత్వం నుండి గుర్తింపు వచ్చిందని తెలిపారు.గుర్తింపు సంఖ్య+- ఖణమీ్రా 014 -0005 (నల్గొండ కొండమల్లేపల్లి) . వచ్చింద న్నారు.గత22 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు కలిగి ఉన్న పాఠశాల అన్నారు. మా పాఠశాలలో ఐఐటీ ఫౌండేషన్, నీట్, ఒలంపియాడ్ తదితర ఉన్నతమైన శ్రేణి ప్రమాణాలతో విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. కొండమల్లేపల్లి పట్టణంలో ఉన్నత శ్రేణి పాఠశాల లేకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను హైదరాబాదు వంటి సుధీర ప్రాంతాలకు పంపి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాంటి వారికి మా పాఠశాలలో చక్కటి విద్యను అందిస్తామన్నారు. మా మీద విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఉన్న నమ్మకం,విశ్వాసంతో ఇప్పుడు కొండమల్లేపల్లిలో మూడవ బ్రాంచి ఏర్పాటు చేయగలిగామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేషరాజుపల్లి వెంకన్న, విప్లవ రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ, మున్సిపల్ వార్డు సభల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్

నల్లగొండ బ్యూరో, మార్చి 31 (వార్తా వేదిక సూర్య )

ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ,మున్సిపల్ వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గ్రామ, మున్సిపల్ వార్డు సభల నిర్వహణ విషయమై మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు ,మండల స్థాయి అధికారులతో ఇదే విషయమై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గ్రామ, మున్సిపల్ వార్డు సభలు నిర్వహించాలని, ఈ గ్రామ,వార్డు సభలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు, తదితరులు అందర్నీ ఆహ్వానించాలన్నారు. గ్రామ సభలో వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల పేర్లన్నీ చదివి వినిపించాలని చెప్పారు. గ్రామసభకు హాజరయ్యే వారి కి అవసరమైన టెంటు, తాగునీరు వంటివి ఏర్పాటు చేయాలని, ఆయా పథకాల కింద లబ్ధిదారులను గుర్తించి వారి ద్వారా వారు పొందిన లబ్ధిపై మాట్లాడించాలన్నారు. గ్రామసభల నిర్వహణ వివరాలన్ని రిపోర్టు రూపంలో డాక్యుమెంటేషన్ చేసి పంపించాలని తెలిపారు. గ్రామసభ సక్రమ నిర్వహణకు గాను ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, గ్రామ సభకు సంబంధించి గ్రామ అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. గ్రామ సభలలో భాగంగా ఆయా పథకాల కింద లబ్ధిదారులకు లబ్ధిని కల్పించే పత్రాల పంపిణీ ఏర్పాటు చేసుకోవాలని, గ్రామసభల ను సవ్యంగా నిర్వహించేందుకు తక్షణమే మండల స్థాయిలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ,వార్డ్ సభలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేలా ఉండేలా




చూడాలని, జిల్లా మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు అందరిని గ్రామ సభలకు పిలవాలని, ప్రభుత్వం ద్వారా వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల పేర్లన్నీ చదివి వినిపించాలని, ముఖ్యంగా రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ జీవిత బీమా, పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకం వంటి వాటన్నిటిపై తెలియజేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆయా శాఖల సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు, అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్ నాయక్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# విద్యార్థులు జాతీయస్థాయిలో ఆడి పథకాలు సాధించడం అభినందనీయం ఎస్సై అజ్మీర రమేష్

దేవరకొండ మార్చి 31 ( వార్త వేదిక సూర్య ):-




కొండమల్లేపల్లి మండల పరిధిలోని సోలిడార్ తెలంగాణ బదిరిల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో పాల్గొని పథకాలు సాధించడం అభినందనీయమని కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ మంగళవారం ప్రారంభించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు కొండమల్లేపల్లిలో ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు, కొండమల్లేపల్లి గాయత్రి పరివార్ నిర్వహకులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, వింజమూరు చంద్రమౌళి, నూతన గంటి జగన్, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి,పాఠశాల నిర్వాహకులు సురేష్, చంద్రయ్య,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లేశ్వరి అశోక్ చంద్ర

నల్లగొండ బ్యూరో, మార్చి 31 (వార్తా వేదిక సూర్య )





99 రోజుల ఆరోగ్య కార్యక్రమం లో భాగంగా 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లేశ్వరి అశోక్ చంద్ర ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. నల్గొండ నగరపాలక సంస్థ 3 వ డివిజన్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్బన్ హెల్త్ సెంటర్ లో హాస్పిటల్ ఇన్చార్జి వైద్యురాలు డాక్టర్ నసేహ తబస్సుశీ నిర్వహిస్తున్నటు వంటి ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం లో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు, పిల్లలకు సంపూర్ణ టీకాలు, రక్త పోటు, షుగర్ పరీక్షలు, క్షయ వ్యాధి, దంత పరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు, హెచ్ ఐ వి పరీక్షలు, ఆర్థోపెటిక్ అనేక వ్యాధులకు అన్ని రకాల వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పానగల్లు, లెప్రస్ కాలనీ, రిక్షా పుల్లర్ కాలనీ ,నందీశ్వర కాలనీ, ఎఫ్ సి ఐ కాలనీ, ఎన్ జి ఓస్ కాలనీ, 18 వ వార్డు ,19 వ వార్డు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాలిగౌరారం ఎస్ ఐ సైదులు కు ఘన సన్మానం

నల్లగొండ బ్యూరో, మార్చి 31 (వార్తా వేదిక సూర్య )



శాలిగౌరారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాలోనే ఎక్కువ అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంలో భాగంగా ఉత్తమ ఎస్ ఐ గా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా ఉత్తమ శాలిగౌరారం ఎస్ ఐ డి. సైదులు ప్రశంసా పత్రం అందుకున్న నేపథ్యంలో వారిని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్లగొండ బ్యూరో, మార్చి 31 (వార్తా వేదిక సూర్య )



మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.

ఏప్రిల్ నెలలో నిర్వహించుకోనున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల నేపథ్యంలో ఏర్పాట్ల చేయమై మంగళవారం ఉదయాదిత్య భవన్లో వివిధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ముందస్తు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహనీయుల జయంతి సందర్భంగా వారిని ఆదర్శంగా తీసుకొని ఆయా వర్గాల అభివృద్ధి ,సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయా వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అంబేద్కర్ జయంతి లాంటి ఉత్సవాలను గ్రామస్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి వరకు నిర్వహించేందుకు సర్క్యులర్ జారీ చేస్తామని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు మహనీయుల చరిత్రను తెలియజేసేలా సందేశాలు ఏర్పాటు చేస్తామని, మహనీయుల జయంతి వేడుకల రోజున వివిధ పథకాల కింద లబ్ధిదారులకు వాటి ఫలితాలను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అవసరమైతే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తామన్నారు.అంతకుముందు ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, బిఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే జయంతుల సందర్భంగా గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలకు జిల్లా అధికారులందరూ హాజరయ్యేలా చూడాలని, జయంతుల సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులు ఇతర ఆస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కోరారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదన కలెక్టర్ కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పి రమేష్, సాంఘిక సంక్షేమ డిడి శశికళ, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ్, జెడ్పి సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి హాజరు కాగా, విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, సంఘాల ప్రతినిధులు మాట్లాడారు.



# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

చింతపల్లి, (వార్తా వేదిక సూర్య )



సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది, గౌరవ ప్రదమైనదని ఘడియ గౌరారం గ్రామ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్ రావు అన్నారు.మంగళవారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయురాలు విధులు నిర్వహిస్తున్న కర్నాటి పద్మ సత్యనారాయణ పదవి విరమణ కార్యక్రమం లో వారు ముఖ్య అధితిగా ఉజ్జిని హేమలత నరేందర్ రావు పాల్గొని మాట్లాడారు..కనిపించే దైవంగా ఎంతో మంది సామాన్యులను గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దిన ఘనత గ్రామీణ ఉపాధ్యాయులదేనన్నారు.ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది

భావి భారత భవిష్యత్తు తరగతి గదులోనే నిర్మితం జరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ఎంత శ్రద్ధ కనపర్చితే దేశం, గ్రామం అంతా బలంగా గ్రామ భవిష్యత్ ఉంటుందన్నారు. పద్మా జీవితంలో ఎంతోమందిని మంచి ఉన్నత ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ఉండడం ఎంతో భాగ్యం అన్ని వారి శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ నీరుడు అంజయ్య ఉప సర్పంచ్ అదిరాల కృష్ణయ్య , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చెర్మన్ మానుపాట్టి మమత,వార్డు మెంబర్స్ తంగేళ్ళ ముత్యాలు,జంగయ్య,ఇంచార్జి హెడ్మాస్టర్ సుమలత, టీచర్స్ అరుణ జ్యోతి, జ్యోతి, హై స్కూల్ ఇంచార్జివెంకటేశం, మల్లారెడ్డిపల్లి హెడ్ మాస్టర్ కొట్లా యాదగిరి , ఉజ్జిని సంతోష్ రావు, తుళ్ళ రమేష్,తదితరులు పాల్గొన్నరు...

# ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు



**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్లగొండ బ్యూరో, మార్చి 31 (వార్తా వేదిక సూర్య )

ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో పదివేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా ప్రయాణించిన మహిళలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లాలో మహిళల కు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని,

మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలోనే సుమారు రూ.340 కోట్ల వరకు ఆదా జరగడం విశేషమని అన్నారు.ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు.ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని,బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు.అదే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలకు విద్యా శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించామని,మహిళల్లో చదువు పట్ల చైతన్యం పెరుగుతుండటం ఆనందకరమని పేర్కొన్నారు.ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని, మహిళా రైతులకు రైతు బీమా, పింఛన్లు వంటి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. త్వరలో అమలు కానున్న ఇందిరమ్మ బీమా పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

జిల్లా మంత్రి చొరవతో ప్రజాప్రతినిధులందరూ కలిసి జిల్లా అభివృద్ధి కోసం



కృషి చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు బస్సుల్లో ప్రయాణించి సుమారు రూ.10 వేల కోట్ల ఆదా సాధించారని చెప్పారు. ఈ పథకం వల్ల మహిళలు నెలకు సగటున రూ.5,000 వరకు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు.ఆర్టీసీ సదుపాయాల మెరుగుదల కోసం మంత్రి అవసరమైన ప్లాట్‌ఫామ్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు.

అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే నలుగురు మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా ప్రయాణికురాలు కల్పన మాట్లాడుతూ, ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జాన్ రెడ్డి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి. జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి ,సిడిపిఓ హరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిపో మేనేజర్ రమణ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్**

నల్లగొండ బ్యూరో, మార్చి 31 (వార్తా వేదిక సూర్య )

నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ వ్యవసాయ అధికారులకు సూచించారు.

మంగళవారం ఆయన తిప్పర్తి మండలం, దుప్పలపల్లి రైతు వేదికలో వ్యవసాయ అధికారులకుద్దేశించి నానో ఎరువుల వినియోగం ద్వారా సుస్థిర వ్యయవసాయాన్ని ప్రోత్సహించడంపై నిర్వహించిన సాంకేతిక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ,డ్రోన్ సాంకేతికత ద్వారా నానో యూరియాను సమర్థవంతంగా ఉపయోగించి పంట దిగుబడులను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026 వానాకాలం సాగుకు రైతులను ముందునుండే సన్నద్ధం చేయాలన్నారు.రైతులు సన్న రకం వరి పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. వానకాలం సీజన్‌లో వ్యవసాయ యంత్రాల వినియోగాన్ని పెంచేందుకు ముందుగానే ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను రైతులకు వివరించి వేరుశనగ, పెసలు మినుములు వంటి పంటలను ప్రోత్సహించాలని చెప్పారు.అదేవిధంగా రైతులను ఉద్యాన పంటల వైపు మళ్లించి స్వీట్ ఆరెంజ్, మలబార్ వంటి అధిక ఆదాయం ఇచ్చే పంటలను సాగు చేయించాలన్నారు . రైతులు పత్తి సాగుపై దృష్టి పెట్టేలా చూడాలని, నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోకుండా ఒరిజినల్ విత్తనాలు మాత్రమే రైతులకు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కేసులు నమోదు చేసి రైతులకు ఇబ్బందికలగకుండా చూడాలన్నారు.అలాగే జిల్లాకు కేటాయించిన సుమారు 10 వేల సాయిల్ హెల్త్ కార్డులు త్వరితగతిన రైతులకు అందజేయాలని, భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచే చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు, ఆర్గానిక్ సాగు వైపు మళ్లి అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, తిప్పర్తి మండల ఏఈ ఓ సన్నీ రాజ్, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు .





# షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి సమస్యల పరిష్కారానికి ఎస్ సి,ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్**

**చట్ట ప్రకారం ఎవరిపైనా వివక్షత చూపించకూడదు**

**ఎక్కడైనా ఎస్సీ ,ఎస్టీ ల పై దాడులు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలి**

**దేవాలయ ప్రవేశం లేకపోవడం, దేవదాసి వ్యవస్థ, అంటరానితనం లాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే తగిన విధంగా చర్యలు తీసుకుంటాం**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్లగొండ బ్యూరో, మార్చి 31 (వార్తా వేదిక సూర్య )



షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి సమస్యల పరిష్కారానికి ఎస్ సి,ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్ సి ,ఎస్ టి అట్రాసిటీ కేసుల జిల్లా స్థాయి విజిలెన్స్ ,మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి లపై దాడులతో పాటు, అస్పృశ్యత నివారణకు కేంద్ర ప్రభుత్వం 1989 లోనే చట్టం తీసుకువచ్చిందని, అనంతరం దానికి కొనసాగింపుగా వివిధ రకాల చట్టాలను చేస్తూ ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరిగిన ఆకృత్యాల కేసుల సమీక్ష, నివారణకు జిల్లా స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, నూతనంగా ఎంపికైన ఎస్సీ, ఎస్ టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ల పై ఆకృత్యాల నివారణకు కృషి చేయాలని, అలాగే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎవరైనా ఎస్సీ, ఎస్టీల పై దాడులు చేస్తే ఎలాంటి సెక్షన్ల కింద కేసులు నమోదవుతాయో, చట్ట ప్రకారం నమోదు చేసే కేసుల వివరాలు, అలాగే దాడులలో నష్టపోయిన వారికి చెల్లించే నష్టపరిహారం, కేసుల సమీక్ష, తదిత అంశాలన్నింటిని కూలంకషంగా సభ్యులకు వివరించారు .అధికారులతో పాటు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్సీ ,ఎస్టీల పై దాడుల నివారణతో పాటు, చట్టాలు, అంటరానితనం, నిర్మూలనపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి వారికి సత్వర న్యాయం చేకూర్చే విధంగా జిల్లా యంత్రాంగం దృష్టికి సమస్యలను తీసుకురావాలని కోరారు. నూతనంగా ఎన్నికైన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని అయన తెలిపారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. చట్ట ప్రకారం ఎవరిపైనా వివక్షత అన్నది చూపించకూడదని, అలా వివక్షత చూపించిన వారిపై కేసులు నమోదవుతాయని, ప్రత్యేకించి ఎస్సీ ,ఎస్టీ ల పై దాడులను నివారించేందుకుగాను ఎస్సీ, ఎస్టీ లపై దాడుల కేసులు తమ దృష్టికి వచ్చిన వెంటనే కేసులు నమోదు చేస్తున్నామని, 60 రోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లపై దాడుల కేసుల విషయంలో సాక్షాలు, ఆధారాల బలంగా ఉన్నచోట దాడులకు పాల్పడ్డ వారిపై శిక్షలు పడిన సందర్భాలు చాలా ఉన్నట్లు వెల్లడించారు. ప్రతినెల చివరి పని దినం రోజున పౌరహక్కుల దినాన్ని నిర్వహించి ఎస్సీ, ఎస్టీలపై దాడుల నివారణ, అంటరానితనం నివారణ పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా ఎస్సీ ,ఎస్టీ ల పై దాడులు దాడులు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ముఖ్యంగా దేవాలయ ప్రవేశం లేకపోవడం, దేవదాసి వ్యవస్థ, అంటరానితనం లాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే తగిన విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నూతనంగా ఎంపికైన సభ్యులు బెజ్జం సైదులు ,మల్లేష్ కుమార్, అనిత కుమారి, శ్రీనివాస్, భాస్కర్ నాయక్, భీరంపల్లి సైదులు, ధనలక్ష్మి లు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీల కేసుల విషయంలో సత్వర న్యాయం జరిగేలా చూడాలని, సమాజంలో ఇంకా అక్కడక్కడ ఎస్సీల పట్ల చిన్నచూపు చూస్తున్నారని, ఎస్సీల సమస్యలను పట్టించుకోవాలని, అలాగే ఎస్సీ ,ఎస్టీ దాడుల కేసులలో తక్షణమే చర్యలు తీసుకునేలా చూడాలని, గ్రామాలలో కొన్ని కేసులు పోలీస్ స్టేషన్ వరకు కూడా రానివ్వకుండా చూస్తున్నారని, ప్రభుత్వం తరఫున ఎస్సీ, ఎస్టీలలో

భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఈ విషయాల పట్ల తెలియని వారికి అవగాహన కల్పించాలని ,ఎస్సీ ,ఎస్టీల పై దాడులు జరగకుండా చూడాలని ,ఎస్సీ, ఎస్టీ కాలనీలలో రహదారులు, మురికి కాల్వలు సరిగా లేవని, ఎస్సీ కుటుంబాలకు ఇప్పటికీ సరైన టాయిలెట్ సౌకర్యం లేవని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శశికళ, ఆర్డీవోలు ,డిఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

- పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్



**భూదాన్ పోచంపల్లి, మార్చి 31 ( వార్త వేదిక సూర్య ):** తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత లవ కుమార్ పోచంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొనసాగుతూ, అసత్య ప్రచారం చేయడాన్ని గమనించామని తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మారిన నేపథ్యంలో పాత పదవులు చెల్లవని , వారికి పూర్తిగా తెలిసినప్పటికీ కావాలని ప్రజలను తప్పు తోవ పట్టించే విధంగా తప్పుడు ప్రచారం చేయడం తగదని అన్నారు . ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నాలుగు వార్డుల్లో కౌన్సిలర్ గా ఓడిపోవడం జరిగిందని,ఆ వైఫల్యాన్ని ఇతరుల వైపే మోపడం వ్యక్తిగతంగా నన్ను లక్ష్యంగా చేసుకోని పూర్తిగా దురుద్దేశపూర్వకమైన చర్యయ ని అన్నారు. ఇటీవల నా వ్యక్తిగత ఫోనును చట్ట విరుద్ధంగా ఫోన్ టాప్ చేయడం వ్యక్తిగత గోప్యతను ఉల్లంఘించడం వంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. భారత రాజ్యాంగం చట్టాల ప్రకారం ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, నా నుండి వివరణ ( సంజాయిషీ ) కోరకుండా తీసుకున్న నిర్ణయాలు చట్టపరంగా చెల్లవని , సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు . సంబంధిత వ్యక్తులు తక్షణమే తప్పుడు ప్రచారం నిలిపివేయాలని , లేనిపక్షంలో సివిల్ క్రిమినల్ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఈ సమావేశంలో చేనేత సహకార సంఘం డైరెక్టర్లు గంజి అంజయ్య, సురపల్లి శ్రీనివాస్ , సిద్ధుల రామచంద్రం , సీత చక్రపాణి, నాయకుడు భారత బాలరత్నం తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించాలి



**మోత్కూరు, మార్చి 31( వార్తా వేదిక సూర్య ):** ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య అన్నారు. మంగళవారం 8వ,వార్డు పరిధిలోని అంగడి బజార్ లో విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన 100 కెవి ట్రాన్స్ ఫార్మర్ ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి,బీసు శ్రీకాంత్, కారుపోతుల వెంకన్న,మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్,విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి ,ఏడి బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జననివాసాల మధ్య ఉన్న రైస్ మిల్లులను ఊరికి దూరంగా తరలించాలి

**మోత్కూరు, మార్చి 31 (వార్తా వేదిక సూర్య);** మోత్కూరు పట్టణంలో జన నివాసాల మధ్య లో ఉన్నట్టువంటి పరమేశ్వర, ధనలక్ష్మి, రామకృష్ణ, శ్రీనివాస, గణేష్ రైస్ మిల్లు లను ఊరికి దూరంగా తరలించాలని డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షులు గుమ్మిడెల్లి పరశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఈమేరకు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న కు ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. . సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఈ రైస్ మిల్లులు ఉండడం వల్ల సొల్యూషన్ దుర్వాసన దుమ్ము వస్తుందని తద్వారా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ రైస్ మిల్లులను తక్షణమే ఊరికి దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చైర్ పర్సన్ ను కోరగా ఆమె సానుకూలంగా స్పందించినట్లు పరశురాములు తెలిపారు.



## పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం కృషి



**మోత్కూరు, మార్చి 31 (వార్త వేదిక సూర్య ):** పెన్షనర్లకు డిజిటల్ ఆర్కే కార్డులు జారీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలను త్వరలోనే తయారవుతున్నట్లుగా తమకు సమాచారం అందిందని పెన్షనర్ల సంఘం రాష్ట్ర సాహిత్య కార్యదర్శి డి నర్సింహ్మారెడ్డి అన్నారు. మంగళవారం మోత్కూరు పెన్షనర్ల యూనిట్ కార్య వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ గార్లకు నగదురహిత చికిత్సను పొందడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం మార్చి నెలలో పెన్షనర్లలో జరిగే జన్మదినోత్సవాలు సామూహికంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు పెన్షనర్ల యూనిట్ అధ్యక్షులు బద్దం యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్లభాయ్, జిల్లా కార్యదర్శి అవిశెట్టి ఆవిలిమల్లు, పెన్షనర్లు టీ.మనోహరాచారి, ఎస్ యాదగిరి లక్ష్మి, వి యాదగిరి, ఎస్ భాస్కరాచారి, ఏ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటను నియోజవర్గం కేంద్రంగా గుర్తించాలి

**రామన్నపేట మార్చి 31( వార్తా వేదిక సూర్య)** రాష్ట్రంలో నియోజకవర్గాల పునరుద్ధరణ లో భాగంగా రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలని నగర కంటి మొగులయ్య ఎస్సి మోర్చా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో నియోజకవర్గం గా ఉన్న రామన్నపేట యధావిధిగా కొనసాగించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది రామన్నపేట మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , ప్రైవేటు కార్యాలయాలు విద్యాసంస్థలు ఉన్నటువంటి ప్రాంతం ఇట్టి విషయంపై అతి త్వరలో ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలవనున్నట్లు చెప్పారు.



# ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి

▸▸ డీహెచ్‌పీఎస్ రాష్ట్ర.ప్రధాన కార్యదర్శి మారూపాక అనిల్ కుమార్






**మోత్కూరు, మార్చి 31(వార్త వేదిక సూర్య);** దేశంలో ఉపాధి అవకాశాల స్వరూపం మారుతున్న ఈ సమయంలో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అమలు అత్యవసరమని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారూపాక అనిల్ కుమార్ అన్నారు. ప్రభుత్వ రంగాలు క్రమ క్రమంగా క్షీణిస్తుండగా, ప్రైవేట్ రంగం విస్తరిస్తున్న పరిస్థితులల్లో దళితులు,వెనుకబడిన వర్గాలకు తగిన అవకాశాలు దక్కకపోవడం సామాజిక న్యాయానికి అన్యాయమే జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) యాదాద్రి భువనగిరి జిల్లా 2వ జిల్లామహా సభలు కాసపాక దయాకర్ అధ్యక్షతన మోత్కూరు కె ఆర్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, సమాన అవకాశాలు కల్పించాలని స్పష్టంగా చెబుతున్నప్పటికీ, ప్రైవేట్ రంగంలో ఈ సూత్రాలు అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు., "ప్రైవేట్ రంగం దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషిస్తోంది కానీ అక్కడ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల దళిత యువత ఉపాధి అవకాశాల నుండి దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఉపాధి సమస్య కాదు ఇది సమానత్వం, గౌరవం, హక్కుల సమస్య" అని స్పష్టం చేశారు. ప్రైవేట్ కంపెనీలల్లో నియామకాల్లో పారదర్శకత ఉండేల చట్టపరమైన మార్పులు తీసుకురావాలని, ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందే కంపెనీలకు రిజర్వేషన్ విధానం తప్పనిసరి చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రైవేట్ రంగంలో కుల వివక్షను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, అమలును పర్యవేక్షించేందుకు స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను అమలు చేసి దళితులకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని లేనిపక్షంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని అనిల్ కుమార్ హెచ్చరించారు. అంతకుముందు ఆ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను అనిల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారయణ,చేడే చంద్రయ్య, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి, ఎఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్, డి.హెచ్ .పి.ఎస్. జిల్లా నాయకులు ఇంజ హేమలత,కిష్టమ్మ,జిట్ట రాములు,న్యాతకాని కిష్టమ్మ, భాగ్యమ్మ,కట్ల యాదగిరి, చేడే సుందర్,బాల నర్సింహా,తదితరులు పాల్గొన్నారు.

## నాడు ఇంటర్ పరీక్షలు? నేడు 10వ తరగతి పరీక్షలు నిర్లక్ష్యం

▸▸ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గోపిని

బాధ్యతల నుండి తొలగింపు

**మహేశ్వరం, మార్చి 31(వార్త వేదిక సూర్య);** మహేశ్వరం మండల కేంద్రం లోని పదవ తరగతి పరీక్ష కేంద్రం మోడల్ స్కూల్ నందు చీఫ్ సూపరింటెండెంటుగా విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ఇ.గోపి 28.3.2026 రోజున గణితం పరీక్ష రోజు ఒక విద్యార్థి పరీక్ష హాల్లోకి ఫోన్ తీసుకెళ్లిన విషయం విద్యార్థి యొక్క ఫోన్ రింగ్ కావటం వలన గుర్తించి అతని నుంచి ఫోన్ తీసుకొని పోలీసు స్టేషనులో అప్పగించడం జరిగింది.పరీక్ష హాల్లోకి వెళ్ళే ముందు ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాల్సి వుంటుంది.పరీక్షల విధుల్లో ఉన్న అధికారుల నిర్లక్ష్యం వలన ఈ సంఘటన జరిగిందని ధ్రువీకరించారు.అదే విధంగా ఇట్టి విషయాన్ని చీఫ్ సూపరింటెండెంట్ ఇ.గోపి,జిల్లా అధికారుల దృష్టికి తీసుకపోలేదని ప్రాథమిక విచారణలో తేలింది.ఇట్టి విషయం పత్రికల ద్వారా తెలుసుకున్న డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ పీవీ శ్రీహరి అత నిని పరీక్షల విధుల్లోంచి తొలగించి షోకాజ్ నోటీ సులు జారీ చేయమని డిఈవో కి ఆదేశాలు జారీ చేశారు. ఇ.గోపి స్థానంలో సీనియర్ టీచర్ అంబిక చీఫ్ సూపరింటెండెంటుగా విధు లు నిర్వహిస్తు న్నారు.జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశా లానుసారం నోటీసుకి వివరణ అందిన తర్వాత విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి పత్రిక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ పరీక్షల విధుల్లో సైతం నిర్లక్ష్యం వహించినందుకు ఇరవై రోజుల క్రితం విధుల్లో నుంచి తప్పించారు.



## బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు కల్యాణోత్సవం

- చిలుకూరు బాలాజీకి పట్టు వస్త్రాల సమర్పణ

**మొయినాబాద్, మార్చి 31 (వార్తా వేదిక సూర్య ):** మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శ్రీ చిలుకూరి బాలాజీ స్వామి కళ్యాణోత్సవంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ గరుగు రాజు పాల్గొన్నారు. అలాగే 1వ వార్డ్ కౌన్సిలర్ చదువు శ్రీలత రామచంద్ర, 19వ వార్డు కౌన్సిలర్ కళ్లెంల జగపతి, 20వ వార్డు కౌన్సిలర్ గునుగుర్తి శిరీష కిరణ్, 21వ వార్డు కౌన్సిలర్ గౌర అనసూయ నరసింహతో ఆలయ మేనేజింగ్ కన్వీనర్ కమిటీ గోపాల కృష్ణస్వాంమి, అర్చకులు రంగరాజన్, కన్నయ్య, మురళి, కిట్టు, సురేశ్, నాగరాజు తో పాటు గ్రామ పెద్దలు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.





## ఆశా వర్కర్లలకు ఉద్యోగ, భద్రత కల్పించాలి

**మోత్కూరు, మార్చి 31(వార్త వేదిక సూర్య ):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రెండున్నర ఏళ్ళు కావొస్తున్న ఆశాల సమస్యలను ఆశలు లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఆశా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించవల్సిన బాధ్యత గల ప్రభుత్వం ఆ ఉద్యోగులను నిర్బంధించి ఇబ్బందులకు గురించేయడం సరికాదన్నారు. నాడు బి.ఆర్.ఎస్ మాదిరిగానే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట ప్రభుత్వం ఆశాలకు ఫిక్స్డ్ వేతనం రూ.18000 వేలు ఇవ్వడంతోపాటు వారి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన 1500 రూపాయల పారితోషికాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## రేపు ఎల్ ఎన్ గార్డెన్ లో మోత్కూరు నియోజకవర్గ సాధన సమితి సమావేశం

**మోత్కూరు, మార్చి 31 (వార్తా వేదిక సూర్య ):** ఇటీవల కేంద్ర ప్రభుత్వం అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని పార్లమెంట్ లో ప్రకటన జారీ చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా నియోజవర్గాలను పురుడు పోసుకోనున్నాయి. మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత కొంతకాలం నుంచి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నాలు,రాస్తారోకోలు, చేయడంతో పాటు తహశీల్దార్ నుంచి కలెక్టర్, ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు వినతి పత్రాలను అందజేశారు. రెండు రోజుల క్రితం కలెక్టర్, అడిషనల్. కలెక్టర్ లకు స్థానిక నియోజవర్గ సాధన సమితి నేతలతో పాటు అంతకుముందు భాజపా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రాలను అందజేశారు. మోత్కూరు మండలాన్ని నియోజకవర్గం సాధించే దిశగా ఈనెల 2న స్థానిక ఎల్.ఎన్ గార్డెన్ లో మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ నియోజకవర్గ సాధన సమితి నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మోత్కూరు తో పాటు గుండాల, ఆత్మకూరు(ఎం ), అడ్డగూడూరు, మోటకొండూరు మండలాలలో ఉన్నా అన్ని రాజకీయ పక్షాల నాయకులు,మేధావులు,కవులు,కళాకారులు, విద్యార్థి ,యువజన ప్రజా సంఘాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


## ఎస్సి ఎస్టీల శ్రేయస్సు కోసమే పౌరహక్కుల దినోత్సవం


**మోత్కూరు, మార్చి 31(వార్త వేదిక సూర్య ):** కుల, మత, జాతి, లింగ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ అన్నారు. మంగళవారం మండలంలోని ముషిపట్ల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఎస్సీ ఎస్టీల శ్రేయస్సు కోసమే ఈ పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు..ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డి ఎస్ఐ సతీష్, ఎస్.ఎస్.ఐ. శ్రీనివాసరావు , ఎంపీఓ జనార్దన్ రెడ్డి, ఆర్.ఐ. రవీంద్రచారి, ఏపీఎం పక్కీరయ్య, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, జిపిఓ ప్రవీణ్, సీసీ భాస్కర్,హెచ్. డబ్ల్యూ ఓ. అశోక్, హెచ్ ఏ మంజుల, ఏ . డబ్ల్యూ టి భార్గవి, ఏఎస్ఐ ఉప సర్పంచ్ నోముల అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మత్స్యగిరి, విబికే దేవేంద్ర, వార్డుసభ్యులు కొల్లు సునీత,ఎలిమినేటి నవీన్ రెడ్డి బుశిపాక శ్రీకాంత్ చెన్నగోని పావని బుశిపాక పద్మ, నేర్లకంటి మత్స్యగిరి, బుశిపాక రమేష్, బుశిపాక నరేష్, యాదగిరి, అంజి, అశోక్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కుల వివక్ష పాటిస్తే కఠిన చర్యలు తప్పవు

- వీరవెళ్లి లో పౌరహక్కుల దినోత్సవం
- డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్
- డివిఎంసి సభ్యులు బర్రె సుదర్శన్





**యాదాద్రి భువనగిరి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య ):** గ్రామాల్లో కులం పేరుతో దూషించడం, వివక్ష చూపడం చట్టం దృష్టిలో నేరమని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భువనగిరి డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్, డివిఎంసి సభ్యులు బర్రె సుదర్శన్ లు అన్నారు. మంగళవారం భువనగిరి మండలం వీర వెళ్ళి గ్రామంలో ఎస్సీ కాలనీలో జరిగిన పౌర హక్కుల దినోత్సవం లో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో కొందరు కులాల పేరుతో వివక్ష చూపెడుతూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారన్నారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 ప్రకారం కులం పేరుతో దూషించినా, కులం పేరుతో వివక్ష చూపిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తారని, జైలుశిక్ష, మరియు జరిమానా కూడా విధిస్తారని వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం లోని శివాలయం, రామాలయం వద్ద దళితులు వివక్ష ఎదుర్కొంటున్నారని తెలిసిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘట నలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు గ్రామంలో జనావాసాల మధ్య ఉన్న సెల్ టవర్ తొలగించాలని కోరారు. భువనగిరి రూరల్ ఎస్సై-2 శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేద న్నారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తా మని హెచ్చరించారు. చట్టం దృష్టిలో అందరూ సమానమే అని అన్నారు. ఈ పౌర హక్కుల దినోత్సవం లో బాలల హక్కుల సంఘం నా యకులు కొడారి వెంకటేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం, హెచ్ డబ్ల్యూ ఓ నాగ సైదులు , ఎంపి హెచ్ఓ కవిత, మాజీ ఎంపిటిసి కంచి మల్లయ్య, జీపీఓ అనిల్ కుమార్, ఏఎస్సై సుధాకర్ పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, గ్రామ వార్డు సభ్యులు,రేపాక లక్ష్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 305
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి బుధవారం, ఏప్రిల్ 1, 2026

## 2న జరిగే హనుమాన్ జయంతిని విజయవంతం చేయాలి

**మోత్కూరు, మార్చి 31 (వార్త వేదిక సూర్య ):** ఈ నెల 2న జరిగే హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ విజయోత్సవ ర్యాలీని ప్రజలు, హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హనుమాన్ జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు కాంబోజు మహేందర్, బిళ్లపాటి మహేందర్ రెడ్డి,గుణగంటి శ్రీధర్, గుండు శ్రీను, బిళ్లపాటి గోవర్ధన్ రెడ్డి పాలోజు శేఖరాచారి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ ర్యాలీ సాయంత్రం 4 గంటలకు స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నుండి ప్రారంభమై శ్రీ రామలింగే శ్వర స్వామి దేవస్థానం వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పీటీసి వాకిటి పద్మ అనంతరెడ్డి



**వలిగొండ: మార్చి 31(వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో బోగారం మైసమ్మ అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వేములకొండ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం తండ్రి మల్లయ్య మ-రణించగా వారి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామరాంరెడ్డి,అరూర్ సర్పంచ్ సుక్క ముత్యాలు, పులిపలుపుల రాములు,అరూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,ఎస్.కె రసూల్, ఆవుల స్వామి,వేముల అనిల్,బోగారం ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు 108 సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయి

**- నిర్వాణ అధికారి రాజబాబు**



**మహేశ్వరం మార్చి 31(వార్తా వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న 108 అంబులెన్స్ను జిల్లా అంబులెన్స్ నిర్వహణ అధికారి రాజబాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ 108 సేవలు ప్రజలకు అందుబాటులో సరైన టైంలో వైద్యం అందిస్తున్నారా లేదా 108 అంబులెన్స్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఒక ప్రాణాన్ని నిలబెట్టడం ఎంతో ముఖ్యం అనేది 108 సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు, అలాగే సిబ్బంది హాజరు వారి పనితీరు పరిశీలించారు, ఆక్సిజన్ సరఫరా విధానాన్ని పరిశీలించారు, మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అత్యవసర సమయంలో ఫోన్ వచ్చిన వెంటనే స్పందించి పేషెంట్ వద్దకు చేరుకోవాలని సూచించారు సిబ్బంది కి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సురేందర్, షఫీ, పాల్గొన్నారు.

## మహేశ్వరం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్

**మహేశ్వరం యూత్ అధ్యక్షుడిగా బదుర్ గూడెం పవన్**

**అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం**





**మహేశ్వరం మార్చి 31 (వార్త వేదిక సూర్య ):** మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్, ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ , గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, అలాగే గ్రామ పెద్దల సహకారంతో మహేశ్వరం గ్రామాన్ని పార్టీ అభివృద్ధి పనులు చురుగ్గా చేపడతానని, పార్టీ ని ముందుకు తీసుకెళ్తామని టిఆర్ఎస్ పార్టీ నాయకులను గ్రామంలో ప్రతి ఒక్కరిని పార్టీ కోసం పనిచేసే విధంగా చూస్తానని పార్టీ బలోపేతం చేయడమే నా లక్ష్యం అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జూరాల రమేష్, వార్డ్ మెంబర్స్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కర్రేళ్ల చంద్రయ్య, అంబయ్య యాదవ్, మాజీ సర్పంచ్ నందం, శివగంగ మాజీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్, పోల్కం బాలయ్య, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కృష్ణ, కడమోని ప్రభాకర్, గ్రామ శాఖ నాయకులు, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.




# వ్యవసాయ ప్రణాళిక రూపొందించాలి

- స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి
- మహిళా రైతులు పోరాడి హక్కులను సాధించుకోవాలి
- ఆల్ ఇండియా కిసాన్ సంఘం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**రామన్నపేట మార్చి 31 (వార్తా వేదిక సూర్య)** వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ ప్రణాళికను రూపొందించి స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను అమలు చేయాలని ఆల్ ఇండియా కిసాన్ సంఘం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మహిళా రైతు సదస్సును తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మహిళా రైతు సదస్సు ప్రారంభ సూచికగా ఆ సంఘం రాష్ట్ర మహిళ కన్వీనర్ కందాల ప్రమీల ఏ ఐ కే ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెలంగాణ. సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ, మహనీయుల చిత్రపటాలకు జూలకంటి రంగారెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినని సుదర్శన్ కార్యదర్శి తీగల సాగర్, జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి,పూలమాలలు వేసి నివాళులర్పించారు తెలంగాణ రాష్ట్ర మహిళా రైతు సదస్సుకు ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ. ప్రస్తుతం

వ్యవసాయ రంగం కార్పొరేట్ల కబంద హస్తాల్లో బందీ గా చేసి రైతాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న మోదీ ప్రభుత్వ విధానాల పై మహిళా రైతులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో నేడు ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా పెట్టుబడికి 50 శాతం అదనంగా గిట్టుబాటు ధర కల్పించాలని సూచించిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేయాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయ రంగంలో మహిళలు 60 నుంచి 70% మంది పనిచేస్తున్నారు నాటు వేసే దగ్గరనుంచి కోత కోసే వరకు అన్ని దశల్లో మహిళల కష్టం ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ రగంలో యాంత్రికరణ పెరిగిన తర్వాత పురుషులకు పనివారం తగ్గిందని అదే క్రమంలో మహిళలకు పని ఒత్తిడి బాగా పెరిగిందని పేర్కొన్నారు. చాలామంది నేడు వ్యవసాయాన్ని వదిలిపెట్టి పట్టణ ప్రాంతాలకు కూలికి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు లేనిదే రాజ్యం లేదనే మాట ప్రతి ఒక్కరు ఉచ్చరించాలి. కానీ రైతు శ్రేయస్సు కోసం పాలకవర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని అన్నారు.వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సవాళ్ళను అధిగమించేందుకురైతుకు సరైన మద్దతు ధర , సరైన సౌకర్యాలుభరోసా కల్పించినప్పుడు మాత్ర మే వవసాయం సుభిక్షంఅవుతుంది. కానీ వ్యవసాయి విరుద్ధ విధానాలుపాలక వర్గాలు అనుసరిస్తున్నాయి. రైతులకు మేలు చేయకపోగా కీడు చేస్తున్నాయి. అని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ అమెరికా ఒత్తిళ్ళకు తలొగ్గిచీకటి వాణిజ్య ఒప్పందాలు చేసుకొనివ్యవసాయ రంగాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు పత్తి , మొక్కజొన్న, సోయాబీన్స్ మొదలగు పంటలకు జీరో టాక్స్ ద్వారా దిగుమతి చేసుకోవడంతో దాని ఫలితంగా స్వదేశీ పంటలకు ఆదరణ తగ్గి రైతుదివాళా తీసే పరిస్థితి నెలకొన్నదన్నారు -కేంద్ర ప్రభుత్వంతీసుకు వచ్చినవిత్తన సవరణ బిల్లు విత్తన రంగాన్ని బహుళ జాతి కం పెనీల చేతిలో పెడుతుంది. విత్తన విద్యుత్ రంగాని పూర్తిగా ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు ముమ్మరం చేసిందన్నారు. ఈ విద్యుత్ సవరణ చట్టం ద్వారా

ఇప్పటివరకు రైతులకు అందుతున్న సబ్సిడీ పథకాలు ఇకపై అందవని పేర్కొన్నారు. రైతాంగ వ్యవస్థ ప్రమాదంలో పడే అవకాశాలున్నారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్లో లో తగు న్యాయం జరగలేదని వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించడంలో అన్యాయం జరిగిందన్నారు. వ్యవసారంగాన్ని కాపాడుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల పట్ల మహిళలు సంఘటితంగా పోరాడి హాక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు మోడీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను తీసుకొస్తే రైతులు 13 నెలల పాటు అదరకుండా బెదరకుండా పోరాటం చేసి చట్టాలను రద్దు చేసే విధంగా హక్కులను సాధించుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్య చేసి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేకుండా చేస్తుందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం చేసి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ

ప్రస్తుతం జరుగుతున్న అమెరికా అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం కేవలం ఆ దేశాల మధ్య మాత్రమే జరగడంలేదని ఆ ప్రభావం ప్రపంచ దేశాలపై ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ చమురు నిల్వల కోసం. తప్పుడు పద్ధతిలో యుద్ధాలు చేస్తున్నారని పేర్కొన్నారు . తెలంగాణ రైతు సంఘంరాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో 70 శాతం మంది మహిళలు పనిచేస్తున్న ప్పటికీ వారికి హక్కులు లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను మరిచి పోతున్నారని వ్యవసాయంలో ఒత్తిళ్ళను ఎదుర్కోలేక మహిళా రైతుల సైతం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మహిళా రైతుల్లో చాలామంది కౌలు రైతులు ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు ఇస్తామన్న రైతు భరోసా ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు కనీసం మద్దతు ధరల చట్టం చేయడం గానీ రుణమాఫీ చేయడం గానీ పంటల భీమా పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చడం గాని చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు వ్యవసాయ రగంలోతమదైన పాత్రను పోషిస్తున్న పాలకులు గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సదస్సులో రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి అరు బండి ప్రసాద్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి మాటూరు బాలరాజు బొంతు రాంబాబు, చీరిక అలీ వేలు జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు మండల అధ్యక్ష కార్యదర్శులు గన్నబోయిన విజయభాస్కర్ బోయిని ఆనంద్ జిల్లెల్ల పెంటయ్య బురుగు వెంకటేశం పాల్గొన్నారు.

## కోతుల నివారణకై చర్యలు

**▸▸ ఇడెం రాధా శ్రీనివాస్**



**రామన్నపేట మార్చి 31 (వార్తా వేదిక సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో కోతుల వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో స్పందించిన గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ తన యొక్క సొంత నిధులతో కోతులను బంధించే బోనులు తయారు చేయించడం జరిగింది. అలాగే మంగళవారం గ్రామంలో కోతులను బంధించడం కోసం మనుషులను పిలిపించి సుమారు 100 కోతులు పట్టించారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని శాశ్వత పరిష్కారం కోసం నూతన బోనులు తయారు చేయించడం జరిగిందని గ్రామస్తుల సహకారంతో కోతులను పట్టించి శ్రీశైలం అడవులలో విడిచిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ కోతులను బంధించే విషయంలో సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్ సెక్రెటరీ మోహన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలు స్వతగా ఎదగాలి

**మున్సిపల్.చైర్ పర్సన్ స్వప్న**



**మోత్కూరు, మార్చి 31 (వార్త వేదిక సూర్య )** ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, మదర్ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు సంధ్యారెడ్డి లు కోరారు మంగళవారం స్థానిక 6వ, వార్డు పరిధిలోని ఆరెగూడెంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని మదర్ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు స్వతగా ఎదగడానికే ఈ కుట్టు మిషన్ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డా. వై. అనూప్ రావు



**కోరుట్ల, మార్చి 31 (వార్తా వేదిక సూర్య ):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కోరుట్ల కు చెందిన డా.వై. అనూప్ రావు ని నియమించిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ . రామచంద్ర రావు .ఇట్టి నియామకానికి సహకరించిన ఇందురు పార్లమెంటు సభ్యులు దర్మపురి అరవింద్. కి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ, కౌన్సిలరు తిరుమల వాసు, రుద్ర సుజాత, కలాల రాధ సాయిచందు, గూగులోతు శ్రీకాంత్, కోరుట మండల ప్రెసిడెంట్ పంచరీ విజయ్, కోరుట టౌన్ సెక్రెటరీ రాజేందర్, సాగర్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ లింగారెడ్డి, సుదావేణి మహేష్, గిన్నెల శ్రీకాంత్, బేక్కం అశోక్, మ్యాకల గణేష్, తులసి కృష్ణ, మాడవేణి నరేష్, పెండెం గణేష్, రాగంశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత

**- నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు**

**- హామీని నెరవేర్చిన కౌన్సిలర్**



**చౌటుప్పల్, మార్చి 31 (వార్తా వేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 12 మరియు 19వ వార్డులలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఆమె స్థానిక కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, పెరిగిన విద్యుత్ వినియోగానికి అనుగుణంగా లో-వోల్టేజీ సమస్యను పరిష్కరించడానికి ఈ నూతన ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం 19 వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ట్రాన్స్ఫారం సమస్యను చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా, స్పందించిన అధికారులు నూతన ట్రాన్స్ఫార్మర్ను మంజూరు చేయించి ఏర్పాటు చేశారని తెలిపారు. 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి మాట్లాడుతూ గత కొంతకాలంగా విద్యుత్ హెచ్చుతగ్గుల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ నిర్ణయంతో చెక్ పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మోగుదాల రమేష్ గౌడ్, ఎస్ కే జానీ బాబు, దేప రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డైరెక్టర్ బాబు శ్రీకాంత్ గౌడ్, విద్యుత్ శాఖ ఏఈ సతీష్ కుమార్,వర్కాల రాము గౌడ్, ఇప్ప వెంకటేష్, మలిగే మల్లేష్, రవితేజ, గోషిక రవి,తదితర నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**